సాక్షి 24|7

కర్నూలు

ఆదివారం 20-8-2017

సంఘమిత్ర నుంచి వైఎస్ నగర్ వరకు..

నేడు వైఎస్ జగన్ రోడ్‌షో

నంద్యాల: ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రోడ్‌షో ఆదివారం 12వ రోజు సంఘమిత్ర నుంచి ప్రారంభం కానుంది. అక్కడి నుంచి ప్రియాంక నగర్, డేనియల్‌పురం చర్చి మీదుగా సంజీవనగర్ గేట్ వరకూ కొనసాగుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకట రెడ్డి, పార్టీ అభ్యర్థి శిల్పామోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం సంజీవనగర్ గేట్ నుంచి రాణి, మహారాణి మీదుగా నందమూరి నగర్ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. నందమూరి నగర్ నుంచి వైఎస్ నగర్ వరకు రోడ్ షో కొనసాగి 12వ రోజు ముగుస్తుందని వెల్లడించారు.

మా మద్దతు శిల్పాకే

ప్రకటించిన ఆర్యవైశ్యులు

6లో



నంద్యాలలోని రేణుకా ఎల్లమ్మ టెంపుల్ మెయిన్ బజార్ వద్ద పోటెత్తిన జనానికి అభివాదం చేస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

ఆర్యవైశ్యులకు బాసట

- అధికారంలోకి వచ్చాక మూడు నెలలకే ప్రత్యేక కార్పొరేషన్
- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ
- చంద్రబాబు పాలనను సాగనంపుదామని పిలుపు
- 11వ రోజూ భారీ జనసందోహం మధ్య కొనసాగిన రోడ్‌షో
- పోటెత్తిన వీధులు.. అడుగడుగునా నీరాజనాలు

సాక్షి బృందం, నంద్యాల :

‘నంద్యాలలోనే కాదు.. రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరికీ అండగా ఉంటాం. వారికి ప్రత్యేక కార్పొరేషన్‌ను మేం అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే ఏర్పాటు చేస్తామ’ని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. నంద్యాల పట్టణాభివృద్ధిని తనకు వదిలేయాలని, మోసాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబును సాగనంపేందుకు ఈ ఎన్నికల్లో ధర్మం, న్యాయం వైపు నిలబడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇందుకోసం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని

మిగతా 6వ పేజీలో

సర్వం సిద్ధం

- ఈవీఎంలపై అపోహలొద్దు
- ఓటు ఎవరికి వేశారో చూసుకునే అవకాశం ఓటరుకు మాత్రమే
- ప్రతిబూత్‌లో వెబ్‌కాస్టింగ్ కెమెరా
- ఓటింగ్‌పై అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన
- జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ

6లో



ఈవీఎంల పనితీరును వివరిస్తున్న సత్యనారాయణ, చిత్రంలో నంద్యాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

- ముందస్తుగా జిల్లాకు 10 డీఆర్‌సీలు
- జిల్లా పంచాయతీ అధికారిణి పార్వతి

కర్నూలు(అర్బన్):

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా పంచాయతీ అధికారిణి పార్వతి చెప్పారు. శనివారం స్థానిక డీపీఓ కార్యాలయంలో ఈఓఆర్‌డీ, పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ ముందుగా పలు గ్రామ పంచాయతీల్లో సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్లు షెడ్లు ఏర్పాటు చేసి వర్మీకంపోస్టు ఎరువు తయారీపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే జిల్లాలోని పాణ్యం, అయ్యలూరు, కోవెలకుంట్ల, హొళగుంద, ఆలూరు, గోనెగండ్ల, గార్గేయపురం, లక్ష్మీపురం, వెల్దుర్తి, పాములపాడు గ్రామ పంచాయతీల్లో డిస్ట్రిక్ట్ రిసోర్సు సెంటర్లు (డీఆర్‌సీ) ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాల్సి ఉందన్నారు. ఒక్కో సెంటర్‌కు ఐదు గ్రామ పంచాయతీలను అనుసంధానం చేస్తామన్నారు. అక్కడ తడిపొడి చెత్త వేరుచేయడం, వర్మీ కంపోస్టు యూనిట్‌కు అవసరమైన పేడను రైతుల నుంచి సేకరించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అంతకు ముందుగా 14వ ఆర్థిక సంఘం నిధులతో డస్ట్‌బిన్లను ఆయా గ్రామ పంచాయతీలు కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. చెత్త సేకరణ కోసం ప్రతి వెయ్యి జనాభాకు ఒక ట్రైసైకిల్ అందజేస్తామన్నారు. సమావేశంలో కర్నూలు డివిజనల్ పంచాయతీ అధికారి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ పార్వతి

ఆర్‌జీబీ ద్వారా రూ.800 కోట్ల రుణాలు

బనగానపల్లె : రాయలసీమ రీజియన్ పరిధిలో ఈ ఏడాది వ్యవసాయ, ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.800 కోట్ల రుణాలు ఇచ్చినట్లు ఆ బ్యాంకు రీజియన్ చైర్మన్ శివశంకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక బనగానపల్లె శాఖ మేనేజర్ వినోద్‌కుమార్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన గృహ రుణ మేళా కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి శాఖ ద్వారా ఈ సంవత్సరం 200 మంది రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేశామన్నారు. మంజూరైన రుణంలో నాబార్డు ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 33 శాతం, ఓసీలకు 25 శాతం సబ్సిడీ సౌకర్యం ఉంటుందన్నారు. త్వరలో పేరుసోముల, ఆర్‌ఎస్ రంగాపురం గ్రామాల్లో నూతన శాఖలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలో అన్ని శాఖల్లో నెట్‌బ్యాంకింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. స్వయం సహాయక బృందాలకు రూ.5 లక్షల నుంచి రూ.10లక్షల వరకు రుణం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో రీజియన్ అధికారి ఆదినారాయణరెడ్డి, స్థానిక బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ తులసిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌జీబీ రీజియన్ చైర్మన్ శివశంకర్‌రెడ్డి

23న వేతనంతో కూడిన సెలవు

కర్నూలు (అగ్రికల్చర్): నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో పనిచేసే ప్రభుత్వ, ప్రభుత్వ రంగ , ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులందరికీ ఈ నెల 23న వేతనంతో కూడిన సెలవును మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రభుత్వం ఈ మేరకు చర్యలు తీసుకుందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వేతర సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు పోలింగ్ జరిగే 23వ తేదీన వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కార్మికశాఖ ఉప కమీషనర్ బాలునాయక్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

పర్యావరణాన్ని రక్షించుకుందాం

– ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ ఆఫీసర్ టి.రాజేంద్రరెడ్డి



మట్టి విగ్రహాలను ఉపయోగించాలని పోస్టర్ విడుదల చేస్తున్న ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు

కల్లూరు (రూరల్): మట్టి గణపతులను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ ఆఫీసర్ టి.రాజేంద్రరెడ్డి పిలుపునిచ్చారు.శనివారం కృష్ణానగర్‌లోని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలని కరపత్రాలు, పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రరెడ్డి మాట్లాడుతూ సహజ రంగులతో కూడిన మట్టి విగ్రహాలకు ఖర్చు తక్కువ అవుతుందన్నారు. వినాయక చవితిని పర్యావరణానికి అనుకూలం చేయాలన్నారు. జలవనరులకు నష్టం కలిగించే రసాయన పదార్థాల వినియోగానికి స్వస్తి పలకాలని సూచించారు. లేకపోతే పలు వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజనల్ ఆఫీసర్ డాక్టర్ పి.ప్రసాదరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు బి.వై.మునిప్రసాద్, వి.సుధాకర్, అకౌంట్స్ ఆఫీసర్ ఎం.రామనాథం పాల్గొన్నారు.

మహానందికి నేడు ఏపీజేఏసీ చైర్మన్

మహానంది: మహానందీశ్వరుడి దర్శనార్థం ఏపీజేఏసీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ ఫణి పేర్రాజు ఆదివారం మహానందికి రానున్నారు. ఏపీజేఏసీ మిలీనియం మార్చ్ పోస్టర్లను ఆవిష్కరిస్తారని మహానంది తహసీల్దార్ ఏసీ సుబ్బారాయుడు తెలిపారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల పెన్షనర్ల సమస్యలపై చర్చిస్తారని చెప్పారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్ విస్తృతం చేయండి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ నరసింహులు

కర్నూలు(హాస్పిటల్): జిల్లాలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై. నరసింహులు చెప్పారు. శనివారం కలెక్టరేట్ నుంచి మండల అధికారులు, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీన ప్రారంభమైన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జిల్లాలో ఆశాజనకంగా ఉందన్నారు. అయితే ఇతర జిల్లాలతో పోలిస్తే మనమింకా ఉద్ధృతం చేయాల్సి ఉందన్నారు. గత వారం మూడో స్థానానికి వచ్చామని, ఇప్పుడు ఏడో స్థానానికి చేరుకున్నామని, పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు. సున్నా నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయించాలన్నారు. వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలని సూచించారు. సమావేశంలో డీఐఓ డాక్టర్ వెంకటరమణ, పీవోడీటీ డాక్టర్ సరస్వతీదేవి, ఇన్‌చార్జ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

22న బీసీహెచ్‌డబ్ల్యూఓ, ఏబీసీడబ్ల్యూఓల సమావేశం

కర్నూలు(అర్బన్): బీసీ వసతి గృహాల విద్యార్థుల బయోహాజరుకు సంబంధించిన అంశంపై ఈ నెల 22వ తేదీన జిల్లాలోని వసతి గృహ సంక్షేమాధికారులు, సహాయ బీసీ సంక్షేమాధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమాధికారి బి. సంజీవరాజు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక బీసీ స్టడీ సర్కిల్‌లో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థుల హాజరును బయోమెట్రిక్ డివైజ్, ఐరీష్ మిషన్ల ద్వారా నమోదు చేయాల్సి ఉందన్నారు. ఈ మిషన్ల వినియోగానికి సంబంధించి ఏవైనా సాంకేతిక సమస్యలు, అనుమానాలు ఉంటే సమావేశంలో నివృత్తి చేసుకోవాలన్నారు. ఆయా మిషన్లకు సంబంధించిన కార్వే కంపెనీకి చెందిన ప్రతినిధులు, న్యాక్ అధికారులతో పాటు బీసీ సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ సమావేశానికి హాజరవుతున్నారని చెప్పారు. సంక్షేమాధికారులు వచ్చేటప్పుడు బయోమెట్రిక్ డివైజ్, ఐరీష్ మిషన్లను తీసుకోరావాలన్నారు.

8 పోలింగ్ కేంద్రాలకు వెబ్‌క్యాస్టింగ్ మినహాయింపు

కర్నూలు(అగ్రికల్చర్): ఉపఎన్నిక జరుగుతున్న నంద్యాల నియోజకవర్గంలో 8 పోలింగ్ కేంద్రాలను వెబ్ క్యాస్టింగ్ నుంచి మినహాయించారు. భీమవరంలో 2, బిల్లలాపురంలో 2, పార్వతీపురంలో 2, ఎస్.నాగులవరంలో 1, బీవీ నగర్‌లో 1 పోలింగ్ కేంద్రాలకు నెట్‌వర్క్ అందలేదు. ఈ కారణంగా ఇక్కడ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటుకు అవకాశం లేకుండా పోయింది. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాలకు వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే 247 పోలింగ్ కేంద్రాలకే ఈ అవకాశం ఏర్పడిందని అధికారులు తెలిపారు. మిగతా ఎనిమిది పోలింగ్ కేంద్రాలకు ఏదో ఒక నెట్ వర్క్‌తో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. వెబ్ క్యాస్టింగ్ లేని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. 195 పోలింగ్ కేంద్రాలకు బీఎస్ఎన్ఎల్, 52 పోలింగ్ కేంద్రాలకు జియో నెట్‌వర్క్‌తో వెబ్ క్యాస్టింగ్ సదుపాయం కల్పించనున్నారు.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ సంస్కృతి | మంగళ రైల్వే | బుధ ప్రజావసరాలు | గురు మనకోసం | శుక్ర లైఫ్ స్టైల్ | శని షాపింగ్ | ఆది రవాణా

కర్నూలు రైల్వే సమాచారం

కర్నూలు మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్ల వివరాలు...

డోన్ వైపు వెళ్లే రైళ్లు

రైలు నెం	పేరు	రాక	పోక
17603	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–యశ్వంతపూర్)	00.50	00.52
19301	ఇండోర్ ఎక్స్‌ప్రెస్(ఇండోర్–యశ్వంతపూర్) మంగళవారం	02.23	02.25
15023	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(గోరఖ్‌పూర్–యశ్వంత్‌పూర్) గురువారం	02.23	02.25
12976	మైసూర్ ఎక్స్‌ప్రెస్(జైపూర్–మైసూర్)బుధ, శుక్ర వారాలు	03.41	03.43
12252	వైనగంగ ఎక్స్‌ప్రెస్(కోర్బా–యశ్వంత్‌పూర్) సోమ, శుక్ర వారాలు	05.45	05.47
12194	జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్(జబల్‌పూర్–యశ్వంత్‌పూర్) ఆదివారం	05:45	05:47
16004	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ (నాగర్‌సోల్–చెన్నై సెంట్రల్) మంగళవారం	05:45	05:47
22684	లక్నో ఎక్స్‌ప్రెస్ (లక్నో–యశ్వంతపూర్) శనివారం	07:03	07:05
57467	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–గుంతకల్)	–	08.10
57623	ప్యాసింజర్ (కాచిగూడ–గుంటూరు)	09:55	10:00
17615	మధురై ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–మధురై) శనివారం	10:14	10:16
17606	మంగళూర్ ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–మంగళూర్) మంగళ, శుక్రవారాలు	10:14	10:16
22120	డబుల్ డెక్కర్ సూపర్ ఫాస్టు (కాచిగూడ– తిరుపతి) బుధ, శనివారాలు	11–00	11–02
12650	కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్ (నిజాముద్దీన్–యశ్వంతపూర్) ఆది, సోమ, మంగళ, బుధ, శుక్ర	11:05	11:07
17023	తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాద్–కర్నూలు)	12.30	–
12708	ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ (నిజామోద్దీన్–తిరుపతి)సోమ, గురు, శనివారాలు	13.34	13.36
57425	ప్యాసింజర్ (కాచిగూడ–గుంతకల్)	15.33	15.35
12648	కొంగు ఎక్స్‌ప్రెస్ (నిజామోద్దీన్–కోయంబత్తూర్) గురువారం	16.08	16.10
77696	ప్యాసింజరు (కర్నూలు సిటీ–నంద్యాల) ఆది, సోమ, గురు, శుక్ర, శనివారాలు	–	17.30
16570	యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–యశ్వంతపూర్) మంగళ, గురు, శనివారాలు	18:30	18:32
57469	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–గుంతకల్)	–	18.50
16353	నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–నాగర్‌కోయిల్) బుధవారం	19:33	19:35
17652	చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్(కాచిగూడ–చెన్నై)	20.08	20.10
57305	ప్యాసింజర్(కాచిగూడ–గుంటూరు)	20.28	20.30
17223	హంద్రీ ఎక్స్‌ప్రెస్ (సికింద్రాబాదు–కర్నూలు సిటీ)	21.35	–
16734	రామేశ్వరం ఎక్స్‌ప్రెస్(ఓఖా–రామేశ్వరం) బుధవారం	21.50	21.52
12766	తిరుపతి ఎక్స్‌ప్రెస్(అమరావతి–తిరుపతి) సోమ, గురువారాలు	21.50	21.52
12770	ఏడు కొండలు ఎక్స్‌ప్రెస్(సికింద్రాబాద్–తిరుపతి) మంగళ, శుక్రవారాలు	21.50	21.52
12785	బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–బెంగుళూరు సిటీ)	22.38	22.40
57435	ప్యాసింజర్(కాచిగూడ–కర్నూలు)	23.45	–
12797	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ–చిత్తూరు)	23.46	23.48

హైదరాబాదు వైపు వెళ్లే రైళ్లు

రైలు నెం	పేరు	రాక	పోక
17604	యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–కాచిగూడ)	00.37	00.39
12786	బెంగుళూరు ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు సిటీ–కాచిగూడ)	01.38	01.40
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్(చిత్తూరు– కాచిగూడ)	02.06	02.08
17651	చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్(చెన్నై ఎగ్మోర్–కాచిగూడ)	03.33	03.35
57306	ప్యాసింజర్ (గుంటూరు–కాచిగూడ)	03.55	03.57
12649	కర్ణాటక సంపర్క్‌క్రాంతి ఎక్స్(యశ్వంతపూర్–నిజాముద్దీన్) ఆది, సోమ, మంగళ, గురు, శని	04:25	04:27
17224	హంద్రీ ఎక్స్‌ప్రెస్(కర్నూలు సిటీ–సికింద్రాబాదు)	–	05.30
15024	గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–గోరఖ్‌పూర్) శుక్రవారం	06.33	06.35
12647	కొంగు ఎక్స్‌ప్రెస్(కోయంబత్తూర్–నిజామొద్దీన్) సోమవారం	06.33	06.35
12251	వైనగంగ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–కోర్బా)బుధ, శని వారాలు	06.33	06.35
22683	లక్నో ఎక్స్‌ప్రెస్(యశ్వంతపూర్–లక్నో) మంగళవారం	06:33	06:35
57436	ప్యాసింజర్ (కర్నూలు సిటీ–కాచిగూడ)	–	07.05
57570	ప్యాసింజరు (గుంతకల్లు – కర్నూలు సిటీ)	07.30	–
57426	ప్యాసింజర్(గుంతకల్–కాచిగూడ)	08.38	08.40
17616	కాచిగూడ ఎక్స్‌ప్రెస్(మధురై–కాచిగూడ) సోమవారం	09.23	09.25
16353	నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్(నాగర్‌కోయిల్–కాచిగూడ) బుధవారం	09:23	09:25
77695	ప్యాసింజరు (నంద్యాల–కర్నూలు సిటీ) ఆది, సోమ, మంగళ, శుక్ర, శనివారాలు	10.20	–
22119	డబుల్ డెక్కర్ సూపర్ ఫాస్టు (తిరుపతి– కాచిగూడ) గురు, ఆదివారాలు	13:02	13:04
12707	ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్(తిరుపతి–నిజామొద్దీన్)సోమ,బుధ,శుక్ర వారాలు	13.02	13.04
17024	తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ (కర్నూలు సిటీ– సికింద్రాబాద్)	–	15.00
57624	ప్యాసింజర్ (గుంటూరు–కాచిగూడ)	15.30	15.35
57468	ప్యాసింజర్(డోన్–కర్నూలు సిటీ)	18.30	–
16003	నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ (చెన్నై సెంట్రల్–నాగర్‌సోల్ (షిరిడీ) ఆదివారం	19:09	19:10
16733	ఓఖా ఎక్స్‌ప్రెస్(రామేశ్వరం–ఓఖా) శనివారం	19.09	19.10
19302	ఇండోర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంత్‌పూర్–ఇండోర్)మంగళవారం	21.52	21.54
12975	జైపూర్ ఎక్స్‌ప్రెస్(మైసూర్–జైపూర్)గురు, శనివారము	21.52	21.54
17605	మంగళూరు ఎక్స్‌ప్రెస్(మంగళూరు–కాచిగూడ) గురు, ఆదివారం	22.30	22.32
16567	కాచిగూడ ఎక్స్‌ప్రెస్(యశ్వంగపూర్–కాచిగూడ) సోమ, బుధ, శుక్రవారాలు	22:30	22:32
12765	అమరావతి ఎక్స్‌ప్రెస్(తిరుపతి– అమరావతి)మంగళ, శనివారాలు	23.50	23.52
12769	ఏడు కొండలు ఎక్స్‌ప్రెస్(తిరుపతి–సికింద్రాబాద్) శుక్ర, సోమవారాలు	23.50	23.52
12193	జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్(యశ్వంతపూర్–జబల్‌పూర్) ఆదివారం	23:50	23:52

రైళ్ల రిజర్వేషన్ సమాచారం వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్లు 139/1345.రైల్వే లకు సంబంధించిన పూర్తి సమాచారానికి www.indianrailways.com, www.southcentralrailway.com వెబ్‌సైట్లను చూడండి. **రైల్వే ఎంక్వైరీ – 08518–220110.** **ఇ–టిక్కెట్ పొందడం ఇలా..** రైల్వే వెబ్‌సైట్ http://www.irctc.co.in ను ఓపెన్‌చేయండి. ● పేరు, పాస్‌వర్డ్, ఎంటర్‌చేసి లాగిన్ అవ్వండి. ● అప్లికేషన్‌లో మరోసారి పేరు, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి పూర్తి అడ్రస్‌తో సబ్‌మిట్ అన్న చోట క్లిక్ చేయండి. ● 'ప్లాన్ మై ట్రావెల్ అండ్ టిక్కెట్స్' కాలమ్‌ను పూర్తి చేయండి. ఈ కాలమ్ లో రూట్స్, ట్రైన్, బెర్తు, టిక్కెట్ ధర తెలుసుకొని పూర్తి చేయాలి. ● టిక్కెట్‌కు డబ్బులు చెల్లించడానికి మేకింగ్ పేమెంట్ వద్ద క్లిక్ చేయాలి. ● మీ డెబిట్ కార్డు ఉన్న బ్యాంక్ కాలమ్‌ను క్లిక్ చేసి టిక్కెట్ బుక్ చేసుకోండి. ● ఇ–టిక్కెట్ బుక్ చేసే వారు రూ.20 యూజర్ ఛార్జీ చెల్లించాలి. ● ఇ–టిక్కెట్ బుకింగ్‌కు ఫోటో ఐడెంటిటీ కార్డు వివరాలు తప్పనిసరిగా ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ పూజా వేళలు



కౌతాళం: వేకువజామున 2.00 అభిషేకం
2.15.నుంచి 2.30 వరకు మహా మంగళహారతి
2.30నుంచి 2.45వరకు బిందుసేవ
3.00నుంచి భక్తులకు దర్శనం
రాత్రి 10.00 గంటలకు మహా మంగళహారతి
చివరి సోమవారం కావడంతో తెల్లవారు జామున 2గంటలకు ప్రత్యేక పూజలు
శాశ్వత పూజలు :
బృందావన అభిషేకం–రూ.1000
అష్టోత్తర శతనామార్చన– రూ.500
ప్రాకారోత్సవ సేవ–రూ.2500
ఆకుపూజ– రూ.1000
ఆర్జిత సేవా టికెట్లు :
వివాహకట్టడి–రూ.500
కళ్యాణవస్త్రం పూజ–రూ.50
అష్టోత్తరము–రూ.50
అభిషేకం–రూ.250
ప్రాకారోత్సవ సేవ– రూ.400
ప్రత్యేక దర్శనం– రూ.10
శీఘ్ర దర్శనం –రూ.25
అతి శీఘ్ర దర్శనం–రూ.100
మహమంగళహారతి– రూ.50
తలనీలాలు– రూ.10
నైవేద్యం – రూ.5
గండ దీపం– రూ.25
ద్విచక్ర వాహన పూజ– రూ.25
భారీ వాహన పూజ– రూ.50
రూములు బుకింగ్ కోసం– వీరేష్ : 9441336349
ఈవో – మల్లికార్జునప్రసాద్ : 9491000738
పాలక మండలి చైర్మన్ – చెన్నబసప్ప : 9553109333
ప్రధాన అర్చకుడు – ఈరప్పస్వామి : 9440553870
ఉపప్రధాన అర్చకుడు – మహదేవస్వామి : 9441336308

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు –ఖాళీ లేవు
రూ.50 గదులు –ఖాళీ లేవు
రూ.100 గదులు –ఖాళీ లేవు
రూ.500 గదులు –ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గరిష్టం కనిష్టం
28.4°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

W

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

మద్యం దుకాణాల బంద్

కర్నూలు : నంద్యాల ఉప ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు మూడు రోజుల పాటు మద్యం దుకాణాలను బంద్ చేయిస్తున్నట్లు కలెక్టర్ సత్యనారాయణ శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్ 23వ తేదీన జరగనున్నందున 21వ తేదీ సాయంత్రం నుంచి 23 సాయంత్రం వరకు జిల్లాలోని కల్లు , మద్యం దుకాణాలు, బార్లు, ఐఎంఎల్ డిపో, క్లబ్బులు, మిలిటరీ క్యాంటీన్, టూరిజం రెస్టారెంట్‌ను సీజ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే 28వ తేదీన ఉదయం నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు.

300 మంది వైఎస్సార్సీపీలో చేరిక



వైఎస్సార్సీపీలో చేరిన 2, 3, 4, 5వార్డులకు చెందిన యువత



వైఎస్సార్సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి

నంద్యాల వ్యవసాయం:

పట్టణంలోని ఎస్‌డీపీఐ కార్యకర్తలు 300మంది శనివారం వైఎస్సార్సీపీలో చేరారు. హబీబుల్లా ఆధ్వర్యంలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ రెడ్డి సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా హబీబుల్లా మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి శిల్పా విజయానికి కృషి చేయాలన్నారు. కర్నూలు వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి హఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ దేశంలో ముస్లింలకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మేలు చేశారన్నారు. అందుకు నంద్యాల ఉప ఎన్నికలో ముస్లింలు వైఎస్సార్సీపీ అభ్యర్థి శిల్పా గెలుపునకు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్ని మోసాలు, కుట్రలు పన్నినా నంద్యాలలో గెలిచేది వైఎస్సార్సీపీనే అన్నారు. మాజీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ ఓటమి భయంతో తమ పార్టీ నాయకుల ఇళ్లపైన పోలీసులతో దాడులు చేయిస్తోందని చెప్పారు. టీడీపీ ఆగడాలను పట్టణ ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో ఓటుతో ఆ పార్టీకి గుణపాఠం నేర్పుతారన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎస్‌డీపీఐ నాయకులు బాషా, జీయాస్ బాషా, మహబూబ్‌బాషా, సమీర్, ఫయాజ్, జావిద్, ముత్తు, తలహా, షఫీ, ముజహిద్, జబిఉల్లా, ఇలియాస్ తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్యులకు బాసట



పేద మహిళ కష్టాలు తెలుసుకుంటున్న జననేత



జగన్‌ను చూసి ఓ అవ్వ ఉద్వేగం..



దివ్యాంగురాలికి భరోసా..

▶ మొదటి పేజీ తరువాయి

భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన రోడ్‌షో 11వ రోజు శనివారం సంజీవనగర్ రామాలయం వద్ద నుంచి కొనసాగింది. ఈ రోడ్‌షోకు జనాలు పోటెత్తారు. అన్ని వార్డుల్లో కిక్కిరిసి పోయారు. జననేతతో సెల్ఫీలు దిగుతూ.. అడుగడుగునా హారతులు ఇస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు సంజీవనగర్ రామాలయం వద్ద ప్రారంభమైన రోడ్‌షో శాంతినికేతన్‌స్కూల్, శేషయ్య చికెన్ సెంటర్, బయటిపేట, పెద్దబండ సత్రం, రేణుక ఎల్లమ్మ దేవాలయం, మెయిన్ బజార్ మీదుగా తెలుగుపేట వరకు కొనసాగింది. రోడ్‌షో ముగిసేసరికి రాత్రి 8.30 గంటలు అయ్యింది. జనం పోటెత్తడంతో 39, 40 వార్డుల్లో దాదాపు ఎనిమిది గంటల సమయం పట్టింది.

ఆత్మీయ ఆలింగనం

జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసిన ఆనందంలో ప్రజలు పెద్దఎత్తున హర్షధ్వానాలు చేశారు. ముస్లిం సోదరులు ఖాశింసా, ఇస్మాయిల్, జాకీర్‌లు.. జగన్‌తో కరచాలనం చేయడంతో వారిని ఆయన ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. బైటిపేటలో రమీజాబీ అనే 80 ఏళ్ల వృద్ధురాలు నడవలేని స్థితిలో ఉండటంతో జగన్ ఆమె వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. ప్రతి రోజు దువా చేయాలని చెప్పడంతో ఆమె ఎంతగానో పొంగిపోయింది. షమీంసా అనే వృద్ధుడు..జననేత జగన్‌తో కరచాలనం చేసి ఎంతగానో సంతోషపడ్డాడు. రామసుబ్బమ్మ అనే వృద్ధురాలిని జగన్ పలకరించగా.. 'మీ నాన్న చనిపోయాడు. దేవుడు నీ వైపే ఉన్నాడు. ధర్మం నీ వెంటే ఉంద'ని తెలపడంతో తనను ఆశీర్వదించాలని జగన్ కోరారు. సుందరమ్మ, రజనీబాయి కూడా జగన్‌తో కరచాలనం చేయగా.. 'అవ్వా బాగున్నారా' అంటూ పలకరించారు. 'మేము నీ వైపే నాయనా' అంటూ వారు సంబరపడ్డారు. షాలిని, కల్యాణి, ఆసియా అనే బాలికలు జగనన్నతో పోటీ పడి సెల్ఫీ తీసుకున్నారు. ఉసేన్‌బీ, మహమ్మద్ సుబాని, షహీనా, రహమ్మద్‌బీ, హర్షియా అనే ముస్లిం మహిళలు జగనన్నతో సెల్ఫీ తీసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. స్పందన అనే మహిళ రచన అనే నాలుగు నెలల పాపను జగనన్న చేతికిచ్చి సెల్ఫీ తీసుకుంది. వెంకటలక్ష్మమ్మ, పక్కీరమ్మ అనే వృద్ధురాళ్లతో జగన్ మాట్లాడుతూ.. వారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు చెప్పారు. దీంతో వారు 'మా మనవడు వచ్చాడంటూ' ఆత్మీయత వ్యక్తం చేశారు.

చంద్రబాబు ప్రభుత్వాన్ని సాగనంపుదాం..

ప్రజలకు అబద్ధపు హామీలిచ్చి ఎన్నికల్లో గెలిచాక ఒక్క హామీ నెరవేర్చని చంద్రబాబు ప్రభుత్వాన్ని సాగనంపాలని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పెద్ద బండ వద్ద రోడ్‌షోలో భాగంగా నిర్వహించిన బహిరంగ సమావేశంలో జగన్ మాట్లాడుతూ అబద్ధాలు ఆడనివ్యక్తి సత్యహరిశ్చంద్రుడని, అబద్ధాలు ఆడే వ్యక్తి దేశంలో ఉన్నాడంటే ఒక్క చంద్రబాబునాయుడేనని చెప్పడంతో ప్రజలు నిజమేనంటూ జగన్ ప్రసంగానికి మాట కలిపారు. నంద్యాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ఎన్నిక కంటే ముందు ఒక్కసారైనా రోడ్ల వెంట కన్పించారా అని అడగడంతో లేదు.. లేదంటూ రెండు చేతులు ఊపి ప్రజలు సమాధానం ఇచ్చారు. సాగుభూమి ఒక్క ఎకరా అయినా ఇచ్చారా.. ఒక్క పక్కా గృహమైనా పేదలకు మంజూరైందా.. బెల్ట్ షాపులు తొలగించారా... రైతులు, డ్వాక్రా మహిళల రుణమాఫీ జరిగిందా అంటూ ప్రజలను అడగడంతో లేదు.. లేదంటూ ప్రజల నుంచి సమాధానం వచ్చింది. నంద్యాలలో భారీ వర్షాలకు కుందూనదికి వరద వచ్చి ముంపునకు గురవుతున్నా పరిస్థితి నివారణకు చంద్రబాబు నిధులు మంజూరు చేశారా అని అడగడంతో లేదంటూ ప్రజలు సమాధానం ఇచ్చారు.

దారి పొడవునా వినతులే

రోడ్ షోలో దారిపొడవునా జనం వైఎస్ జగన్‌కు వినతులు అందించారు. సంజీవనగర్ రామాలయం వద్ద ఆదర్శ రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి వినతిపత్రం అందజేశారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో రాష్ట్రంలో 46వేల మంది ఆదర్శరైతులుండేవారని, టీడీపీ అధికారంలోకి రాగానే అందరినీ తొలగించారని జగన్ దృష్టికి తెచ్చారు. అధికారంలోకి వస్తే తమకు న్యాయం చేయాలని కోరారు. జిలానీబాషా అనే వికలాంగుడు తనకు ఉద్యోగం చూపాలని కోరగా మన ప్రభుత్వం లేదని జగన్ తెలియజేస్తూ అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ. 3వేల పింఛన్ అందజేస్తామని తెలిపారు. తనకు ట్రైసైకిల్ కావాలని వినతిపత్రం అందజేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పగా మనం అధికారంలోకి వచ్చాక వికలాంగులకు భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు.

టీడీపీ బెదిరింపులకు భయపడొద్దు: శిల్పా

టీడీపీ నాయకుల బెదిరింపులకు భయపడవద్దని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాల ప్రజలకు భరోసా ఇచ్చారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దబండ వద్ద వైఎస్ జగన్ నిర్వహించిన రోడ్‌షోలో శిల్పా మాట్లాడుతూ టీడీపీ నాయకులు ఎన్నో అరాచకాలకు పాల్పడుతున్నారని, ప్రతి ఒక్కరికి తాము అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు. శిల్పా, బ్రహ్మానందరెడ్డి మధ్య కాకుండా జగన్, చంద్రబాబు మధ్య జరుగుతున్న ఎన్నికలుగా భావించి ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. 2004 వరకు రామాలయం, పెద్దబండ సత్రం, తల్లిపీరు వీధి, నీలివీధి, మెయిన్ బజారుకు రెండు, లేదా మూడు రోజులకోసారి అదీ ఏ అర్ధరాత్రి సమయంలోనో మంచినీళ్లు వచ్చేవని, అప్పుడు పట్టణ ప్రజలు ఎంతగా ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసన్నారు. అప్పట్లో మంత్రిగా ఫరూక్, ఎంపీగా భూమా నాగిరెడ్డి ఉన్నా కూడా పట్టించుకోలేదన్నారు. నంద్యాల ప్రజలకు నంద్యాల రాజకీయం కావాలా లేదా ఆళ్లగడ్డ, బనగానపల్లె రాజకీయాలు కావాలో నిర్ణయించుకోవాలన్నారు. భూమా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆర్యవైశ్యులను రాళ్లు, కట్టెలతో నడి బజారులో కొట్టుకుంటూ తీసుకెళ్లారని, మున్సిపాల్టీలో సమావేశం జరగాలన్నా నేడు పోలీసులు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి పాలన అవసరమా అని శిల్పా ప్రశ్నించారు. తాను ఏనాడు ఎవరినీ ఒక్కమాట అనలేదని, తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంచినీటితోపాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. నిత్యావసర సరుకులతోపాటు వడ్డీలేని రుణాలు అందిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. తమకు ఓటు వేస్తే పింఛన్లు, రేషన్‌కార్డులు పోతాయని అపోహ పడవద్దని, కోర్టుకు వెళ్లయినా ప్రజలకు న్యాయం చేయిస్తామని భరోసా ఇచ్చారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలను పలకరిస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి

మా మద్దతు శిల్పాకే

- ఆత్మీయ సమావేశంలో ప్రకటించిన ఆర్యవైశ్యులు
- వైఎస్ జగన్, శిల్పా సోదరులతో సహా ప్రముఖుల హాజరు
- వైశ్యులకు వైఎస్ఆర్ ఎంతో మేలు చేశారని ప్రశంసలు
- కార్పొరేషన్ ఏర్పాటు హామీపై జగన్‌కు అభినందనలు

సాక్షి బృందం, నంద్యాల : నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి తామంతా మద్దతునిస్తున్నట్లు నంద్యాల పట్టణ ఆర్యవైశ్యులు ప్రకటించారు. శనివారం నంద్యాల టౌన్ హాలులో నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో వైశ్యులు ఈ మేరకు నిర్ణయించారు. దాల్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు నెరవాటి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, ఆయన సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డి, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ.. వైఎస్ఆర్ హయాంలో ఏ సమస్య వచ్చినా నేరుగా ఆయనకు చెప్పుకొని పరిష్కారం పొందేవాళ్లమని గుర్తు చేశారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించడం అభినందనీయమన్నారు. దీంతో నంద్యాలతో పాటు 13 జిల్లాల్లో ఉన్న ప్రతి ఆర్యవైశ్యుడూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. పీఏసీ సభ్యుడు గుబ్బా చంద్రశేఖర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఎంతో మేలు చేశారని, అదే బాటలో అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వైఎస్ జగన్ ప్రకటించడం అభినందనీయమన్నారు. పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ మాజీ సీఎం కె.రోశయ్య 2009 ఎన్నికల్లో పోటీ చేయకపోయినా ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేశారని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మూడేన్నరేళ్ల నుంచి తిరుగున్నా సీఎం చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని వైఎస్ జగన్ ప్రకటించడం అభినందనీయమన్నారు.

- ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో కార్యక్రమం అనంతరం వైఎస్ జగన్‌ను పెద్ద పూల మాలలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.
- సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అత్యూరి ఆంజనేయులు, కార్యదర్శి మిట్టపల్లి రమేష్, అధికార ప్రతినిధి రేపాల శ్రీనివాస్, సుబ్బ లక్ష్మయ్య, స్థానిక నాయకులు గంగిశెట్టి శ్రీధర్, మాఘం రఘు, అయ్యపుశెట్టి సుబ్రహ్మణ్యం, సుబ్బారామయ్య, రమేష్, రాజేష్, మహేష్, వస్త్ర వ్యాపారస్తుల సంఘం నాయకులు మేడం సుబ్బలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల మేలు కోరే వ్యక్తిని

ఆర్యవైశ్యులంటే నాకెంతో అభిమానం. 1982 నుంచి నా వ్యాపార, రాజకీయ ఎదుగుదలకు సహకరించిన వారిలో ఆర్యవైశ్యులే ఎక్కువ. ఇప్పటి వరకు ఏ వ్యాపారస్తుడికీ చిన్న కీడు కూడా చేయలేదు. వారి నుంచి వచ్చిన విన్నపాల మేరకే, ఆర్యవైశ్యుల వ్యాపారం కోసం 29 ప్రాంతాల్లో ఉన్న శిల్పా దుకాణాలను తొలగించాం. ఎంతో మంది నిరుపేద ఆర్యవైశ్యులకు వడ్డీలేని రుణాలు, ఇళ్ల స్థలాలు అందించాం. అధికార పార్టీకి చెందిన నేతలు రూ.100 కోట్లు దోచుకున్నారు. నంద్యాల పట్టణంలో ఆళ్లగడ్డ రాజకీయాలకు తావు లేకుండా చేస్తాం. ఏడాది ఓపిక పడితే నంద్యాలకు మంచి వైభవం వస్తోంది.

– శిల్పా మోహన్‌రెడ్డి

ఆర్యవైశ్యులకు అండగా మా కుటుంబం

వ్యాపారస్తులు, ఆర్యవైశ్యులకు మా కుటుంబం ఎప్పుడూ అండగా ఉం టోంది. ఏ ఇబ్బందులు వచ్చినా ఆదుకునేందుకు ముందుంటాం. మధ్య వ్యక్తి లేకుండానే నేరుగా వచ్చి మాతో సమస్యలు చెప్పుకోవచ్చు.

– మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణి రెడ్డి

సర్వం సిద్ధం

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన నిర్వహించే పోలింగ్ సందర్భంగా పట్టణంలోని ఆర్‌డీఓ కార్యాలయంలో శనివారం సాయంత్రం నంద్యాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్‌తో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎంలపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. నియోజకవర్గంలో 255 పోలింగ్ కేంద్రాల్లో 110 సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. ఆ కేంద్రాల్లో విధుల నిర్వహణకు ఇతర ప్రాంతాల సిబ్బందిని వినియోగిస్తామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్ కెమెరా ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గాన్ని 20 సెక్టార్లను ఏర్పాటు చేసి, ఒక్కొక్క సెక్టార్‌కు జిల్లాస్థాయి అధికారిని నియమించామన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా మొట్టమొదటిసారిగా వీవీ ప్యాడ్‌లపై తమ ఓటు ఎవరికి వేశామన్నది ఓటరు చూసుకోవచ్చన్నారు. ఓటు ఎలా వేయాలి, ఈవీఎంల పనితీరు, వీవీ ప్యాడ్‌లపై తమ ఓటు చూసుకునే అవకాశం వంటి వాటి గురించి ప్రజలకు వివరించడానికి ప్రతి గ్రామం, వార్డుల్లో అధికారులు పర్యటించి అవగాహన కల్పిస్తారన్నారు. ఓటరు వేసే ఓటు ఎవరికీ తెలిసే ప్రసక్తే లేదన్నారు. పోలింగ్ సిబ్బంది 22వ తేదీ ఉదయమే డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకుంటారని ఆరోజే వారికి విధుల కేటాయింపు, ఎన్నికకు సంబంధించిన సామగ్రిని బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలిస్తామన్నారు.



పార్కుల అభివృద్ధికి చర్యలు

ఇంజినీరింగ్ అధికారులకు మునిసిపల్ కమిషనర్ ఆదేశం




సమస్యలను తెలుసుకుంటున్న కమిషనర్

కర్నూలు (టౌన్): నగరంలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను మునిసిపల్ కమిషనర్ సీబీ హరినాథర్‌రెడ్డి ఆదేశించారు. స్థానిక చాణిక్య పురి కాలనీని నగరపాలక కమిషనర్ శనివారం పర్యటించారు. అలాగే ఏ. క్యాంపు, ఫైర్‌స్టేషన్ ప్రాంతం, జోహరాపురం రోడ్డు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతాలలో పార్కులు అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను మొదటి ప్రాధాన్యత కింద పరిష్కరిస్తామన్నారు. ప్రజలు సైతం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నగరపాలక ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వీరశేఖర్, హర్టికల్చర్ అధికారి సుజాత, డీఈ నయాబ్ రసూల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 2122	రూ. 4588
ఆముదం	రూ. 4032	రూ. 4032
ఉల్లి	రూ. 1000	రూ. 2200

అండర్ ఓవర్ బ్రిడ్జికి సమాంతరంగా రోడ్డు వెడల్పు చేయాలి



అండర్ బ్రిడ్జి వెడల్పు ఎంత ఉందో దానికి సమాంతరంగా రహదారి వెడల్పు చేయాలి. దుకాణాల యజమానులతో చర్చించి నష్టపరిహారం చెల్లించాలి. పనులు త్వరగా పూర్తి చేసి వ్యాపారాలు సజావుగా సాగే వీలు కల్పించాలి

–శివనాగిరెడ్డి, రవిరాజ ఏజెన్సీస్

వ్యాపారాలు దెబ్బతింటున్నాయి



అండర్ బ్రిడ్జి కింద వాహనాల రాకపోకలు సాగించకుండా గోడ నిర్మించారు. దీంతో జనం రాకపోకలు లేక మా వ్యాపారం జరగడం లేదు. గుమస్తాలకు నెల జీతాలు చెల్లించలేక పోతున్నాం. కొందరు దుకాణాలకు అద్దె చెల్లించలేక మూసివేశారు.

–వెంకటేశ్వర్లు, రేవతి సప్లయర్స్

అధికారులు సత్వరం స్పందించాలి




రోడ్డు విస్తరణతో నష్టపోయే దుకాణాదారులతో మాట్లాడి పనులు త్వరగా చేపట్టాలి. దీనిపై స్థానిక ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కృష్ణానగర్ వ్యాపారస్తులు, ఇళ్ల యజమానులందరూ కలిసి మున్సిపల్ కమిషనర్‌ను కలిశాం. అయినా ఇంకా పనులు ప్రారంభించలేదు.

–భాస్కర్ రెడ్డి, కృష్ణానగర్

తొలగని అడ్డంకి

- మొదలు కాని కృష్ణానగర్ రోడ్డు విస్తరణ
- దుకాణాల కూల్చివేతకు మార్కింగ్‌తో సరి
- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న స్థానికులు, వాహనచోదకులు





రాకపోకలు సాగకుండా అండర్ ఓవర్ బ్రిడ్జికి అడ్డుగా నిర్మించిన గోడ (ఇన్‌సెట్) రోడ్డు వైండింగ్‌లో దుకాణాల కూల్చివేతకు ఇచ్చిన మార్కింగ్ చూపుతున్న దృశ్యం

కల్లూర:

కృష్ణానగర్ రైల్వే అండర్ ఓవర్ బ్రిడ్జి పూర్తి అయినా వాహనాల రాకపోకలు సాగడం లేదు. రోడ్డు విస్తరణ కోసం రెండు నెలల క్రితం అండర్ ఓవర్ బ్రిడ్జికి అడ్డుగా గోడ కట్టారు. దీంతో బిర్లా గేటు నుంచి కృష్ణానగర్ వైపు రాకపోకలు నిలిచిపోయి వాహనచోదకులు అష్టకష్టాలు పడుతున్నారు.

కృష్ణానగర్ రోడ్డు ఇరుకుగా ఉందని మునిసిపల్ అధికారులు విస్తరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. ప్రస్తుతం 40 అడుగుల రోడ్డును 60 అడుగులు చేస్తున్నామని దుకాణాలకు, ఇళ్లకు మార్కింగ్ ఇచ్చారు. అయితే, 50 అడుగులు చాలని దుకాణాల యజమానులు మున్సిపల్ అధికారులకు విన్నవించారు. అలాగే, విస్తరణ పనుల సందర్భంగా కూల్చివేసే దుకాణాలకు, ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ రెండు విషయాలపై అధికారులు ఇప్పటి వరకు వారికి స్పష్టత ఇవ్వలేదు. పనులు కూడా మొదలు పెట్టలేదు. త్వరగా ఏదో ఒక నిర్ణయం తీసుకుని రోడ్డు వైండింగ్ పనులు పూర్తి చేసి వాహనాల రాకపోకలను కొనసాగించాలని 26, 27వ వార్డులకు చెందిన పలు కాలనీల ప్రజలు, దుకాణాల యజమానులు కోరుతున్నారు.

బీడీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గఫూర్

కల్లూరు (రూరల్): బీడీ కార్మికులందరికీ జీఓ నంబర్ 41 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.గఫూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో సీఐటీయూ రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. బీడీ కార్మికులకు వేతనాల్లో జరుగుతున్న అన్యాయంపై పాలకులను నిలదీయాలని చెప్పారు. 2017 సంవత్సరం యూనియన్ సభ్యత్వాన్ని సెప్టెంబరు 10లోగా పూర్తి చేయాలని సమావేశంలో తీర్మానించారు. వచ్చేనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు తమిళనాడులోని వేలూరులో జరుగుతున్న అఖిల భారత బీడీ వర్కర్స్ ఫెడరేషన్ 7వ మహాసభలకు 10 మంది ప్రతినిధులను సమావేశం ఎంపిక చేసింది. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.అజయ్‌కుమార్, బీడీ రంగం రాష్ట్ర అధ్యక్షుడు పి.చైతన్య, సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి అంజిబాబు, నాయకులు అబ్దుల్ దేశాయ్, రవికుమార్, రాముడు, మిన్నల్లా, షెహనాజ్, చాంద్, షమీనా

అభయగిరిని సందర్శించిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

కర్నూలు సిటీ: స్థానిక సిల్వర్‌జూబ్లీ డిగ్రీ కాలేజీకి చెందిన ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్–1,3 వలంటీర్లు శనివారం గార్గేయపురం దగ్గర ఉన్న అభయగిరి మెర్సీ సెంటర్‌ను సందర్శించారు. అక్కడి రోగులకు రూ. 7 వేలు విలువ చేసే సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ వారిని ఆనందింపజేశారు.కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డా.వెంకటేశ్వరరావు, లలిత కుమారి పాల్గొన్నారు.

కర్నూలు | ఆదివారం | ఆగస్టు | 20 | 2017 సాక్షి

పురుగుమందు ప్రభావంతో మహిళ మృతి

మంత్రాలయం రూరల్: పంటలకు పురుగు మందు పిచికారికి వెళ్లిన ఓ మహిళ చేతులను సరిగా శుభ్రం చేసుకోని కారణంగా విష ప్రభావానికి లోనై మృత్యువాతపడింది. మంత్రాలయం ఏఎస్‌ఐ మూర్తి వివరాల మేరకు.. మండల పరిధిలోని బూదూరుకు చెందిన మంగళి రాఘవేంద్ర భార్య మాధవి(23) శుక్రవారం భర్త వెంట పొలంలో పురుగు మందు పిచికారి పనికి వెళ్లింది. పని అనంతరం పురుగు మందు కలిపిన చేతులను సరిగా శుభ్రం చేసుకోకుండా భోజనం చేయడంతో అర్ధరాత్రి అస్వస్థతకు గురైంది. కుటుంబసభ్యులు ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు కర్నూలుకు రెఫర్ చేశారు. ఈ మేరకు కర్నూలుకు తరలిస్తుండగా ఆమె మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

బైక్‌లు ఢీ.. ఇద్దరికి గాయాలు

కొలిమిగుండ్ల: పెట్నికోట–కాచాటి విశ్వేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అవుకు మండలం కొండమనాయినపల్లెకు చెందిన ఇద్దరు గాయపడ్డారు. గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి, వెంకట్రాముడు వ్యక్తిగత పనుల నిమిత్తం బైకుల్లో వెళ్తూ ఎదురెదురుగా ఢీకొన్నారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరినీ స్థానికులు తాడిపత్రిలోని ఆసుపత్రికి తరలించారు.

గుర్తుతెలియని వృద్ధురాలు మృతి



బేతంచెర్ల : మండల పరిధిలోని మద్దిలేటి స్వామి ఆలయ కాటేజీ నిర్మాణం వద్ద శనివారం గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందింది. ఆలయ సిబ్బంది, పోలీసుల వివరాల మేరకు.. 60 సంవత్సరాల వయసున్న వృద్ధురాలు స్వామి దర్శనార్థం వచ్చి శుక్రవారం రాత్రి ఆలయ పరిసరాల్లోని కాటేజీ వద్ద నిద్రించింది. శనివారం అటువైపు వెళ్లిన వారు ఆమె చనిపోయినట్లు గుర్తించి ఆలయ అధికారులకు తెలియజేశారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం రావడంతో హెడ్ కానిస్టేబుల్ ప్రతాప్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె వైద్యశాలకు తరలించారు.

సెప్టెంబర్‌లో ఇంటింటికీ మొక్కల పంపిణీ

రుద్రవరం : సెప్టెంబర్ మొదటి నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నామని రేంజర్ శ్రీరాములు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఫారెస్ట్ కార్యాలయ సమీపంలోని నర్సరీలో సుమారు 1.50 లక్షల మొక్కల పెంపకం చేపట్టామన్నారు. గత ఏడాది మిగిలిపోయిన లక్ష మొక్కలకు తోడు ఈ ఏడాది మరో 50 వేల మొక్కలు పెంచామన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా మొక్కలు తీసుకెళ్లే వారి సంఖ్య తగ్గిందన్నారు. వచ్చే ఏడాది గృహాల వద్ద పెంచుకునే గోరింటాకు, కానుగ, బాదం, వేప, టేకు తదితర మొక్కల పెంపకం చేపడతామని తెలిపారు.

స్వచ్ఛ పురస్కారానికి వీరారెడ్డి పల్లె పాఠశాల

శిరివెళ్ల: స్వచ్ఛభారత్‌లో భాగంగా వీరారెడ్డిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల జాతీయ స్వచ్ఛవిద్యాలయ పురస్కారానికి ఎంపికైందని హెచ్‌ఎం అలివేలమ్మ శనివారం తెలిపారు. 2015–17కు గాను రాష్ట్రం నుంచి 21 పాఠశాలలను ఎంపిక చేయగా అందులో తమ పాఠశాల కూడా ఉందన్నారు. పాఠశాల, విద్యార్థుల పరిశుభ్రత విభాగంలో ఎంపికైందని చెప్పారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో పాఠశాల నుంచి తాను, ఒక విద్యార్థి పాల్గొంటామని వివరించారు.

రూ. 2.12 లక్షలు స్వాధీనం



నగదును ఎన్నికల అధికారులకు అప్పగిస్తున్న స్క్వాడ్ సిబ్బంది

నూనెపల్లె: ఉప ఎన్నికల నేపథ్యంలో నంద్యాల శివారులోని అయ్యలూరుమెట్ట చెక్‌పోస్ట్ వద్ద శనివారం రూ. 2.12లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు స్క్వాడ్ సభ్యుడు రాజా రఘువర్మ తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద సోదాల్లో భాగంగా ఆళ్లగడ్డ నుంచి నంద్యాల వైపు వస్తున్న ఓ కారులో తనిఖీలు చేయగా నగదు లభ్యమైందన్నారు. ఈ మేరకు నగదును స్వాధీనం చేసుకుని ఎన్నికల అధికారులకు అప్పగించామని తెలిపారు.

కబళించిన మృత్యువు

- ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు దుర్మరణం
- మృతులు తాడిపత్రికి చెందిన బావ, బావమరిది
- లక్షుంపల్లె సమీపంలో ఘటన



ప్రమాద స్థలంలో ట్రాక్టర్, మరణించిన నడిపి సుబ్బన్న



కుమ్మరి మధు (28) మృతదేహం



నడిపి సుబ్బన్న (45) మృతదేహం

అవుకు: బంధువుల ఇంట్లో మరణం సంభవించడంతో పరామర్శకు వెళ్లిన బావ, బావమరిదిని మృత్యువు ట్రాక్టర్ రూపంలో ఎదురొచ్చి కబళించింది. బాధిత కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. అవుకు మండలం లక్షుంపల్లె వద్ద శనివారం బైకును ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరు మరణించారు. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన నడిపి సుబ్బన్న(45) పట్టణంలోని పాలిష్ ఫ్యాక్టరీలో కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేవాడు. ఈయనకు భార్య వెంకటలక్ష్మమ్మ, ఇద్దరు కుమారులున్నారు. అలాగే పట్టణానికే చెందిన ఈయన బావ మరిది కుమ్మరి రాజు(28) గోబీ సెంటర్ నడుపుతూ జీవనం సాగించేవాడు. ఈయనకు భార్య లక్ష్మీదేవితోపాటు మూడేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలున్నారు. ఈ క్రమంలో ప్యాపిలి మండలం నేరేడుచర్ల గ్రామానికి చెందిన బంధువు చనిపోవడంతో వారి కుటుంబీకులను పరామర్శించేందుకు శనివారం ఉదయం ఇద్దరూ బైక్‌పై గ్రామానికి వెళ్లారు. సాయంత్రం సమయంలో గ్రామం నుంచి తాడిపత్రికి బయలుదేరారు. లక్షుంపల్లె వద్దకు రాగానే కంబగిరి క్షేత్రం నుంచి ఎదురుగా వస్తున్న ట్రాక్టర్(ఏపీ 21, టీడబ్ల్యూ1607) అదుపుతప్పి వీరి బైకును ఢీకొట్టింది. ఘటనలో నడిపి సుబ్బన్న అక్కడికక్కడే మృతి చెందగా, కుమ్మరి రాజు తీవ్రంగా గాయపడ్డాడు. ఇతన్ని డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు.

ఉసురు తీసిన విద్యుత్

- కరెంట్ షాక్‌తో కార్మికుడి మృతి
- పెట్నికోటలో ఘటన



మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య, కుటుంబ సభ్యులు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎర్రబోతుల వెంకటరెడ్డి

కొలిమిగుండ్ల: ఎస్సీ కార్పొరేషన్ కింద మంజూరైన రుణంతో పాలిష్ మిషన్ నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తిని విధి విద్యుదాఘాతం రూపంలో బలి తీసుకుంది. మండల పరిధిలోని పెట్నికోట గ్రామంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన బళ్లారి ఆంజనేయులు(30) పాలిష్ మిషన్ రన్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఉదయం 6గంటల నుంచే త్రీఫేజ్ విద్యుత్ రావడంతో కాఫీ తాగి పనిలోకి వెళ్లాడు. రివర్స్ నీటి గుంతలో దిగి ఒండ్రు మట్టిని ఇనుప పైపుతో తీస్తుండగా అది ప్రధాన విద్యుత్‌లైన్‌కు తాకి షాక్ కొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎర్రబోతుల వెంకటరెడ్డి గ్రామానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. ట్రాన్స్‌కో ఏఈ సూర్యనారాయణరెడ్డితో మాట్లాడి ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్‌ఐ ఉస్మాన్‌ఘని తెలిపారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య



మరణించిన వెంకట నరసింహ



కుటుంభ సభ్యులతో .. (ఫైల్)

అవుకు: కుటుంబ కలహాల కారణంగా మనస్థాపం చెందిన అవుకు ఈబీసీ కాలనీకి చెందిన ఓ వ్యక్తి శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ వెంకటరామిరెడ్డి వివరాల మేరకు.. కాలనీకి చెందిన అన్నయ్య, లక్ష్మీపుల్లమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు వెంకట నరసింహ(28) వేరు కాపురం పెట్టాలని ఇంట్లో వాళ్లతో తరుచుగా గొడవ పడేవాడు. తన మాట ఎవరూ వినకపోవడంతో మనస్థాపం చెంది అఘాయిత్యానికి పాల్పడ్డాడు. శనివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితికి చేరుకున్న అతన్ని కుటుంబ సభ్యులు 108 వాహనంలో బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మరణించాడు. మృతునికి భార్య లక్ష్మీదేవి, ఏడాది వయసున్న కూతురు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బనగానపల్లెలో ఉరివేసుకుని..



బనగానపల్లె రూరల్ : పట్టణంలోని మంగళవారంపేటకు చెందిన బోయ కాయల రాజు(45) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ రాకేష్ తెలిపారు. ఇతడు తాగి వచ్చి నిత్యం వేధిస్తుండడంతో భార్య నాగేంద్రమ్మ ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె ఎక్కడుందో తెలియకపోవడంతోపాటు ఆదరించే వారు ఎవరూ లేకపోవడంతో శుక్రవారం రాత్రి ఇంటి వద్ద ఉన్న చెట్టుకు ఉరివేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు వెళ్లి పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి సోదరుడు రంగడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

దొంగ అరెస్టు

- చోరీ సొత్తు స్వాధీనం



నిందితునితో డోన్ సీఐ శ్రీనివాసులు గౌడ్, ఎస్‌ఐ



స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి నగలు

డోన్ టౌన్ : మండల పరిధిలోని గ్రామాల్లో ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న తుగ్గలి మండలం రాంపల్లెకు చెందిన బోయ రంగస్వామిని శనివారం రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ శ్రీనివాసులు గౌడ్ తన కార్యాలయంలో విలేకరులకు వెల్లడించారు. మండల పరిధిలోని దేవరబండ గ్రామానికి చెందిన వెంకటనారాయణ, నాగేష్ ఇళ్లతో పాటు ఎద్దుపెంట గ్రామానికి చెందిన ఉపేంద్ర ఇళ్లలో నిందితుడు గత నెల 15, 17 తేదీల్లో చోరీకి పాల్పడ్డాడు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితున్ని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 5తులాల బంగారం, 14తులాల వెండి నగలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితునిపై పత్తికొండ, తుగ్గలి పోలీస్ స్టేషన్లలో ఇప్పటికే కేసులు నమోదైనట్లు వెల్లడించారు.

అంతా అస్తవ్యస్తం

- అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యల దరువు
- సిబ్బందికి మూడు నెలలుగా అందని వేతనాలు
- అన్న అమృత హస్తం పథకానికి ధరల మోత
- వంటపాత్రలు లేక ఇబ్బందులు



కర్నూలు (హాస్పిటల్):

అంగన్‌వాడీ కేంద్రాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. వేతనాలు రాక, పనిభారం పెరగడం వంటి సమస్యలతో అంగనవాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో మొత్తం 16 ఐసీడీఎస్ ప్రాజెక్టులలో 3,486 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించేందుకు గాను సెక్టార్లుగా విభజించి ఒక్కొక్క సూపర్‌వైజర్ పర్యవేక్షిస్తుంటారు. తల్లుల పోషణ స్థాయిని మెరుగుపరిచి, వారిలో రక్తహీనతను తగ్గించడం, తక్కువ బరువుతో పుట్టే పిల్లల సంఖ్యను తగ్గించడం, మాతాశి శుమరణాలు తగ్గించడం, ఆరోగ్యం, పోషణ పద్ధతులను, అలవాట్లను మెరుగుపరచడం అంగన్‌వాడీ కేంద్రాల లక్ష్యాలు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు ఆట, పాట, కథ, సంభాషణ, సృజనాత్మకతతో కూడిన విద్య, మంచి అలవాట్లు నేర్పించాలి. ఇందుకోసం పిల్లలు సులువుగా, ఇష్టంగా నేర్చుకునేందుకు ఆటవస్తువులు, పుస్తకాలు ఇస్తున్నారు. ఈ మేరకు ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల్లో మొత్తం 96,628 మంది పిల్లలు ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి.

పరిస్థితి ఇలా...!

జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పరిస్థితి దారుణంగా ఉంది. ఒక పక్క పనిభారం, మరో పక్క సకాలంలో వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రీ ప్రీమరీ పాఠశాలల పేరుతో అంగన్‌వాడీ కేంద్రాల విలీనాలు, అన్న అమృతహస్తం పేరుతో అదనపు భారాలు పెట్టి వెట్టిచాకిరి చేయిస్తుండటంతో ఆందోళన చెందుతున్నారు. ఈ పథకానికి సకాలంలో బిల్లులురాకపోవడం, కూరగాయల ధరలు పెరగడం, వంట సామగ్రి లేకపోవడంతో నిర్వహణ భారంగా మారింది. వీటితో పాటు ఆన్‌లైన్ విధానం, ఆధార్ అనుసంధానం వంటివి వీరికి మరింత తలనొప్పిగా మారాయి. ఇటీవల మున్సిపాల్టీల్లో ప్రీ ప్రైమరీ స్కూళ్ల పేరిట మూడు అంగన్‌వాడీ సెంటర్లను ఒకటిగా చేస్తున్నారు. ఈ కారణంగా తమను భవిష్యత్‌లో ఉద్యోగంలో ఉంచుతారా..?, తొలగిస్తారా..? అని ఆందోళన చెందుతున్నారు.

మూడు నెలలుగా వేతనాలు కరువు

జిల్లాలోని అంగన్‌వాడీలకు మూడు నెలలుగా వేతనాలు లేవు. కేంద్రాల్లో పనిచేసే అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ.7వేలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.4,500, ఆయాకు రూ.4,500 వేతనంగా ఇస్తున్నారు. గతంలో మాదిరిగా గాకుండా ప్రస్తుతం వారి ఖాతాల్లోనే వేతనాలు వేస్తున్నారు. అయినా కూడా ఎప్పటిలాగానే వీరికి వేతనాలు ఆలస్యంగా వస్తున్నాయి. వీరికి మే నెలలో మాత్రమే వేతనాలు అందాయి. కేంద్ర ప్రభుత్వం 2015 మార్చిలో మినీ అంగన్‌వాడీ వర్కర్లకు కేంద్రం రూ.750 వేతనాన్ని పెంచింది. కానీ దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మంజూరు చేయలేదు. ఈ విషయమై ఈ నెల 11వ తేదీన అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అయినా కూడా ప్రభుత్వంలో చలనం రాలేదు.

ప్రాజెక్టుల వారీగా అంగన్‌వాడీ కేంద్రాలు

ప్రాజెక్టు	మెయిన్ అంగన్‌వాడీ	మినీ అంగన్‌వాడీ
ఆత్మకూరు	202	12
ఆళ్లగడ్డ	248	7
ఆదోని రూరల్	226	0
కోడుమూరు	173	0
పత్తికొండ	322	7
ఎమ్మిగనూరు	336	0
ఆలూరు	229	5
నందికొట్కూరు	238	0
బనగానపల్లి	209	8
నంద్యాల రూరల్	266	7
కోవెలకుంట్ల	180	5
కర్నూలు అర్బన్	137	2
డోన్	278	5
కర్నూలు రూరల్	210	4
నంద్యాల అర్బన్	106	1
ఆదోని అర్బన్	126	0
మొత్తం	3,486	63

కొత్త విధానంతో కొంత జాప్యం

గతంలో మాదిరిగా గాకుండా ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలను నేరుగా వారి ఖాతాల్లోకే నేరుగా పడుతున్నాయి. కొత్త విధానం కాబట్టి మొదట్లో కాస్త ఆలస్యం కావచ్చు. త్వరలో వీరికి నెలనెలా ఖాతాల్లో వేతనాలు పడే అవకాశం ఉంది. మినీ అంగన్‌వాడీలకు పెరిగిన వేతనాల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– జుబేదాబేగం, పీడీ, ఐసీడీఎస్

అప్పు చేసి అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ



అంగన్‌వాడీ కేంద్రాల అద్దెలు 8 నెలలుగా చెల్లించడం లేదు. గ్యాస్‌బిల్లులు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. అన్న అమృత హస్తం పథకానికి సామాన్లు రాలేదు. వంట గ్యాస్‌కు సబ్సిడీ రాకపోవడంతో బ్లాక్‌లో కొంటున్నాం. పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచడం లేదు. అంగన్‌వాడీ కార్యకర్తలు అప్పులు చేసి సెంటర్లు నిర్వహిస్తున్నారు. మూడు నెలల నిల్వ ఉండే టెట్రా పాలప్యాకెట్లు ఇస్తుండటంతో చాలా వరకు చెడిపోతున్నాయి. బియ్యం, పప్పులను రేషన్ షాపు నుంచి తెచ్చుకునేందుకు ప్రభుత్వం ఇచ్చే చార్జి సరిపోవడం లేదు. అన్న అమృత హస్తం పథకం నిర్వహణకు అదనంగా హెల్పర్‌ను ఇవ్వాలి. *– జె.లలిత, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటీయుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి*

మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు

- ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



ప్రచారంలో పాల్గొన్న ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

సాక్షి ఎన్నికల బృందం : నంద్యాల అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నారని, ఆయన మాటలను నమ్మి మరోమారు మోసపోవద్దని ఓటర్లకు ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సూచించారు. శనివారం ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శ్యామ్‌నగర్, బీసీ కాలనీ, దేవనగర్ తదితర కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీల్లో ఆయన ఓటర్లతో మాట్లాడారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లేనిపోని హామీలు ఇచ్చారన్నారు. ఆ హామీలను దశలవారీగా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం తమపార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఓటర్లు ప్రజా సంక్షేమాన్ని కోరుకునే శిల్పామోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జిట్టా నాగేష్, పత్తికొండ శ్రీరంగడు, ఆయా కాలనీల స్థానిక నేతలు పాల్గొన్నారు.

మద్దిలేటయ్యకు రూ. 3.5 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న దాత పెద్ద పుల్లయ్య

బేతంచెర్ల: మండలపరిధిలోని మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో రూ.5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 60 గదుల కాటేజీలో ఓ గదికి నందికొట్కూరుకు చెందిన బెత్తం శెట్టి పెద్ద పుల్లయ్య రూ. 3.56 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు ఆయన శనివారం నగదును ఆలయ చైర్మన్ ఎల్లనాగయ్యకు అందించారు. ఈసందర్భంగా దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనం చేయించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది దామోదర్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

భయ‘బడి’పోతున్నారు



ఈ చిత్రంలో కనిపిస్తోంది టి. సోమలగూడూరులోని ఎస్సీ కాలనీ చివరలోని ప్రాథమిక పాఠశాల. ఇక్కడ 235 మంది విద్యార్థుల చదువుకుంటన్నారు. ఆహ్లాదకర వాతావరణం కానరాదు.. భయపడుతూ బడికి వెళ్లే దుస్థితి నెలకొంది. ఎదుటే పెద్ద ఇంకుడు గుంత నిర్మించారు.. అందులో వర్షపునీరు నిండుగా చేరి పెద్ద చెరువును తలపిస్తోంది. కనీసం కంచెకూడా ఏర్పాటు చేయలేదు. చిన్నపిల్లలు సమీపంలోనే ఆటలాడుతూ ఉంటారు. ప్రమాదవశాత్తు అందులో పడితే ఆచూకి కనుక్కోవడం కూడా కష్టమే. బడిలో కనీసం తాగేందుకు నీరు కూడా లేదు. మధ్యాహ్నం భోజనం చేసే విద్యార్థులు నీటి కోసం తల్లడిల్లుతున్నారు. తరగతి గదుల కొరత వేధిస్తోంది. పాఠశాల బాగోగుల గూర్చి పట్టించుకునేనాథుడే కరువయ్యారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- టి.సోమలగూడూరు (నందవరం)

వైభవంగా ద్వాదశి వేడుకలు



మంత్రాలయం రూరల్: శ్రీ మఠంలో శనివారం ద్వాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి శ్రీ మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆశీస్సులతో స్వామివారి మూల బృందావనానికి నిర్మల్య, ఫల, పుష్ప, క్షీరాభిషేకాలు నిర్వహించారు. రాత్రి ఉత్సవమూర్తి ప్రహ్లదరాయులను చెక్క, వెండి, బంగారు రథోత్సవాలపై కొలువుంచి శ్రీ మఠం మాఢ వీధుల్లో ఊరేగించారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

పోరాటంతోనే హక్కుల సాధన

- బీఎస్ఎన్ఎల్ ఈయూ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పిలుపు



మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి

కర్నూలు (ఓల్డ్‌సిటీ): హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యమని బీఎస్ఎన్ఎల్ ఈయూ జిల్లా అధ్యక్షుడు జి.విజయ భాస్కరరెడ్డి అన్నారు. స్థానిక హెడ్ పోస్టాఫీసు ఆవరణలో ఏఐజీడీఎస్‌యూ చేపట్టిన సమ్మె శనివారానికి నాలుగో రోజుకు చేరింది. సమ్మెకు బీఎస్ఎన్ఎల్ ఈయూ జిల్లా శాఖ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1.30 లక్షల పోస్టాఫీసుల్లో 2.72 లక్షల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. వారిని తపాలా శాఖ దోపిడీకి గురిచేస్తోందని విమర్శించారు. ఏఐజీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి వి.లక్ష్మీకాంత్ మాట్లాడుతూ కార్మికులు ఎన్ని ఆందోళనలు చేపట్టినా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. జీడీఎస్‌లకు ఎనిమిది గంటల పని కల్పించి వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌పీఈ పీ3 కార్యదర్శి వై.శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకుడు ఖాసీం, ఈయూ జిల్లా కార్యదర్శి డి.వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు జి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు నగరంలో డివిజన్ స్థాయి ర్యాలీ:

సోమవారం డివిజన్ స్థాయి గ్రామీణ తపాలా ఉద్యోగులతో నగరంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు డివిజన్ కార్యదర్శి వి.లక్ష్మీకాంత్ ప్రకటించారు. డివిజన్ పరిధిలోని ఆదోని, పత్తికొండ, నందికొట్కూరు, బేతంచెర్లతో పాటు అన్ని ఎస్‌వోలు, బీవోల జీడీఎస్‌లు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

సూక్ష్మ పరిశీలకులు అత్యంత కీలకం



మాట్లాడుతున్న హిమాన్షు జ్యోతి చౌదరి



హాజరైన సూక్ష్మ పరిశీలకులు

- నిబంధనలు ఉల్లంఘిస్తే 9704009097కు ఫోన్ చేయండి
- సాధారణ పరిశీలకుడు హిమాన్షు జ్యోతి చౌదరి

కర్నూలు(అగ్రికల్చర్):

నంద్యాల ఉపఎన్నిక ప్రశాంతంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకులు అత్యంత కీలకంగా వ్యవహరించాల్సి ఉందని ఎన్నికల సాధారణ పరిశీలకుడు, సీనియర్ ఐఏఎస్ అధికారి హిమాన్షు జ్యోతి చౌదరి తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల సూక్ష్మ పరిశీలకులకు శనివారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకుడు హిమాన్షు జ్యోతి చౌదరి మాట్లాడారు. పోలింగ్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా జరుగుతుందో.. లేదో నిశితంగా గమనించాల్సి ఉందన్నారు. పోలింగ్ కేంద్రంలో మార్గదర్శకాలను ఎవరు ఉల్లంఘించినా సూక్ష్మ పరిశీలకులు వాదనకు దిగరాదని, తన దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు. పోలింగ్ విధిగా రహస్య పద్ధతిలోనే జరుగాల్సి ఉందని, దీనిని ఎవరు ఉల్లంఘించినా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 128 ప్రకారం 3 నెలల జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. రీ పోల్ నిర్వహించాల్సి వస్తే సూక్ష్మ పరిశీలకుల డైరీ కీలకమవుతుందన్నారు. పోలింగ్ ఈ నెల 23న ఉదయం 7 నుంచి సాయంత్రం 6వరకు జరుగుతుందని, సూక్ష్మ పరిశీలకులు ఉదయం 6గంటలకే పోలింగ్ కేంద్రం వద్ద ఉండాలని తెలిపారు. పోలింగ్‌కు గంట ముందు అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల వరకు ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు చేపట్టరాదన్నారు. నియమావళిని ఉల్లంఘించారని అనిపిస్తే వెంటనే తన సెల్ నంబరు 9704009097కు ఫోన్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ... నంద్యాల ఉప ఎన్నికను స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో ఉందన్నారు. జెడ్పీ సీఈఓ ఈశ్వర్, సీపీఓ ఆనంద్ నాయక్, కర్నూలు, ఆదోని ఆర్డీఓలు హుసేన్‌సాహెబ్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు అద్దె కార్యకర్తలు

- పెద్దలకు రూ. 300, పిల్లలకు రూ. 150
- ఒక్కోవార్డు నుంచి 200 మంది తరలింపు



నంద్యాల సాక్షి బృందం: ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో ఉపఎన్నికల ప్రచారానికి తెలుగుదేశం పార్టీ.. అద్దెకార్యకర్తలను ఉపయోగించుకుంటోంది. శనివారం నంద్యాల పట్టణంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభకు కూడా అద్దె కార్యకర్తలను పెద్ద ఎత్తున తరలించారు. పెద్దలకు ఒక్కొక్కరికి రూ. 300, పిల్లలకు రూ. 150 ప్రకారం కూలి ఇచ్చి తరలించారు. నంద్యాలలో ఒక్కోవార్డు నుంచి 200 మంది అద్దె కార్యకర్తలను తరలించారు. మరోవైపు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. 11 రోజులుగా నంద్యాల నియోజకవర్గంలో రోడ్‌షో, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజలు నుంచి విశేష స్పందన వస్తోంది. దీన్ని జీర్ణించుకోలేని టీడీపీ నాయకులు జననేత రోడ్‌షోలకు వెళ్లకుండా కూలి ఇచ్చి ప్రజలను అడ్డుకుంటున్నారు. మరోవైపు సీఎం చంద్రబాబు సభకు జనాలు కరువు కావడంతో అద్దె కార్యకర్తలను తరలించడం కొసమెరుపు.

2.07 లక్షల మందికి ఓటర్ స్లిప్‌లు

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల నియోజకవర్గంలో 2,18,858 మంది ఓటర్లు ఉండగా శుక్రవారం నాటికి 2.07 లక్షల మందికి ఓటరు స్లిప్‌లు పంపిణీ చేశారు. శనివారం స్లిప్‌ల పంపిణీపై సెక్టోరల్ అధికారుల నుంచి వివరాలు తీసుకొని మిగిలిన 11వేలకు పైగా ఓటర్లతో ఏఎస్‌డీ(ఆబ్‌సెంట్, సిఫ్టెడ్, డెత్) లిస్ట్‌ను సిద్ధం చేశారు. ఈ లిస్ట్‌లో ఉన్న ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కోవాలంటే ఎన్నికల కమిషన్ సూచించిన గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపాల్సి ఉంటుంది. ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు పాసుపుస్తకం, ఉద్యోగులయితే సంబంధిత అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డు, విద్యార్థులయితే విద్యాసంస్థ ఇచ్చిన గుర్తింపు కార్డు తదితర వాటిల్లో ఏదో ఒకటి చూపాల్సి ఉంటుంది. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,18,858 మంది ఉండగా ఇందులో మహిళలు 1,11,018, పురుషులు 1,07,778 మంది, ఇతరులు 62 మంది ఉన్నారు. పురుషులతో పోలిస్తే మహిళా ఓటర్లు 3,220 ఎక్కువగా ఉన్నారు.

పాపం 'పల్లె'



ఒకప్పుడు మందీ మార్బలం..మంత్రి పదవితో ఓ వెలుగు వెలిగిన అనంతపురం జిల్లా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డికి నంద్యాల ఉపఎన్నికల ప్రచారంలో కష్టాలు వచ్చిపడ్డాయి. మంత్రి పదవి లేకపోవడంతో ఆయనను సొంత పార్టీ వారే పట్టించుకోవడం మరిచారు. శనివారం..సీఎం చంద్రబాబు కార్యక్రమానికి ప్రత్యేక వాహనంలో కాకుండా మీడియాకు కేటాయించిన లారీలో ఇరుక్కొని కూర్చొని వెళ్లడం చర్చనీయాంశమైంది. పల్లె రఘునాథ్ రెడ్డి.. సమాచార శాఖ, ఐటీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమలో ఏ కార్యక్రమం జరిగినా ముఖ్యమంత్రి పక్కన కూర్చోబెట్టుకొని వెళ్లేవారు. పదవి లేకపోవడంతో నేడు పట్టించుకోవడం లేదనే విమర్శలు వచ్చాయి.

– నంద్యాల సాక్షి బృందం

అభివృద్ధి పేరుతో మభ్యపెడుతున్న టీడీపీ

- ఎంపీ బుట్టా రేణుక



ప్రచారంలో ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్యే గుమ్మనూరు

సాక్షి ఎన్నికల బృందం : అభివృద్ధి పేరుతో నంద్యాల ఓటర్లను అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు మభ్య పెడుతున్నారని కర్నూలు పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆరోపించారు. శనివారం ఆమె ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి నంద్యాల ఉప ఎన్నికల ప్రచారాన్ని 35వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తి అయ్యిందన్నారు. ప్రస్తుతం ఉప ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో హడావుడిగా అభివృద్ధి కార్యక్రమాలను తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిందని ఆమె పేర్కొన్నారు. అభివృద్ధి పనుల పేరుతో ప్రజలను మభ్య పెడుతూ మరోసారి అన్నివర్గాల ప్రజలను మోసం చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. ప్రజలు బాగా ఆలోచించి ఉప ఎన్నికల్లో తమపార్టీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈమె వెంట స్థానిక నేతలు ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మంత్రులు

- నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నంద్యాలవ్యవసాయం: నంద్యాల ఉపఎన్నికల నేపథ్యంలో మంత్రులు, టీడీపీ నేతలు కరెన్సీ నోట్ల కట్టలతో రోడ్లపై తిరుగుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మండిపడ్డారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమానమున్న వాహనాలను తనిఖీ చేయిస్తే టీడీపీ నేతలకు ఉలికెందుకని ప్రశ్నించారు. నంద్యాల శివారులోని గాజులపల్లె మెట్ట ఘటనలో చంద్రబాబు ప్యాంట్రికార్లు మాత్రం తనిఖీ చేసి దాని వెనుకున్న కారు, బస్సులను తనిఖీలు చేయకుండా అధికారులు వదిలేశారని తెలిపారు. రోజుకు ఒక చపాతి మాత్రమే తినే చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా ప్యాంట్రీకారు అవసరమా అని ప్రశ్నించారు. మూడున్నరేళ్లుగా నంద్యాలవైపు కన్నెత్తి చూడని సీఎం.. ఎన్నికల సమయంలో మోసపూరిత వాగ్దానాలు ఇస్తున్నారన్నారు. కేబినెట్‌లో ఒక ముస్లింను కూడా తీసుకోని చంద్రబాబు..నంద్యాలలో ముస్లింలకు ఏదో చేస్తారని అనుకోవడం పొరపాటేనన్నారు. మూడున్నరేళ్లుగా చంద్రబాబు చేస్తున్న మోసాలకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, కాపులు, ముస్లింలు మిగతా వారంతా ఒక్కటై నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

పవన్ అభిమానులూ.. గుర్తుంచుకోండి..

2014లో చంద్రబాబును నమ్మిన పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. మూడేళ్ల తర్వాత చంద్రబాబు మోసాలను గుర్తించారని, అందుకే రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న టీడీపీకి జనసేన దూరంగా ఉందన్నారు. పవన్ అభిమానులు ఈ విషయాన్ని గుర్తించుకోవాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

ఏపీని అప్పుల ఊబిలోకి నెట్టిన చంద్రబాబు

తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ



మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

నూనెపల్లె: ఏపీ రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ ఆరోపించారు. పద్మావతినగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి పేరుతో చంద్రబాబు, విదేశాలకు వెళ్లి అప్పులు తెచ్చి ప్రజలపై రుద్దేందుకు చూస్తున్నారని తెలిపారు. అరచేతిలో సింగపూర్, మలేసియా దేశాలను చూపుతూ అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. నంద్యాల ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్నారని ఇప్పటికైనా ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. జాతీయ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కుర్షద్ మాట్లాడుతూ.. దేశంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. మహిళలపై, దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో విఫలమయ్యారన్నారు. కేంద్రంలోని బీజేపీకి మద్దతిస్తున్న టీడీపీకి గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్, మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలీ, సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మీ తీర్పుతో చంద్రబాబు దిమ్మ తిరగాలి: ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



నంద్యాల పట్టణంలో జనసంద్రమైన వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రోడ్‌షో

భయాన్ని తొలగిస్తూ..

భరోసానిస్తూ..

చిన్నారులను దీవిస్తూ..వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ.. యువకులతో కరచాలనం చేస్తూ..టీడీపీ దౌర్జన్యాలను ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రోడ్‌షో శనివారం పదకొండో రోజు నంద్యాల పట్టణంలో కొనసాగింది. అధికార పార్టీ నేతలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, అండగా తాముంటామని ప్రజలకు జననేత భరోసానిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు.. ముఖ్యమంత్రి కావడం కోసం ఎన్నికల ముందు, ఆ తర్వాత అన్ని రకాలుగా ప్రజలను మోసం చేశారని, ఉప ఎన్నికలో బుద్ధి చెప్పాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

\- నంద్యాల



వైఎస్సార్‌సీపీలో చేరిన ఓబులపతి, చిత్రంలో పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి



ముస్లిం మహిళలను ఆత్మీయంగా పలకరిస్తూ..



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకుడు నూర్ అహమ్మద్



జననేత రాకతో వెల్లివిరిసిన ఆనందం..



దివ్యాంగురాలికి జననేత భరోసా..



రోజాకుంట వీధిలో అభిమాన నేతతో కరచాలనం చేస్తున్న యువకులు



ఆటోగ్రాఫ్ తీసుకుంటూ..



అభిమానుల కోరిక మేరకు సెల్ఫీ..



అవ్వకు ఆత్మీయ స్పర్శ..



ముస్లిం నేతలతో..



అతిథి సత్కారం



శౌరిరెడ్డి హాస్పిటల్ ప్రాంతంలో..



చంద్రబాబు పాలనను ఇలా..ఇలా తరిమేద్దాం అంటూ చేతులూపుతున్న ప్రజలు



అన్నయ్యతో సెల్ఫీ..



తల్లిపీర వీధిలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

Automobiles

■2 TATA NANO కార్లు కొనబడును. అమ్మదలచిన వారు వెంటే సంప్రదించండి. 94947 37257, 89195 90821. [L-598227]

Education

■ ఒకే సం॥లో 10th/ ఇంటర్/ డిగ్రీ/ P.G/ డిప్లమో/B.Tech/ MBA/ MCA/ (డిస్కంటి న్యూవారే)పరీక్షలు Oct/ Nov. కడప.సంప్ర: 8985569679, 9490127924 [C-884644]

PG DISTANCE & EVENING COLLEGE

■ నాగార్జున, గీతం, రాయలసీమ యూనివర్సిటీ దూర విద్య ద్వారా M.Sc, MBA, MCA, M.Com, MSW, MA (All) Distance & BLISC, MLISC రెగ్యులర్. హాస్టల్ వసతి కలదు. శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కర్నూలు. 93937 28410. [L-598211]

COMPUTER EDUCATION



■ IT WISDOM (Vinayaka Chavithi Offer upto 30% DIS.) MS. Office, Photoshop, P.C H.W & N.W, C, C++, JAVA, .NET, Oracle, Autocad, Tally, DTP, DCA, ADCA, PGDCA etc., KNL - 97041 12524. [L-598175]

■ NIZAMMS (ISO Certified) : M.S. Office, DTP, Tally, Photoshop, C,C++, Java, Oracle, Hardware etc. Join NIZAMMS for the Best Computer Education. Near Raj Theatre, KNL. 98661 19944, 248444. [L-598202]

■ గత 29 సం॥లుగా అత్యుత్తమ శిక్షణ అందిస్తున్న NICE COMPUTERS M.S.Office, DTP, Tally, H.W, AUTO CAD, C, C++, JAVA, Spoken English, Beside Sri Rama Talkies, KNL - 93968 61308 [L-598064]

EXCELLENT COACHING

■ ECET - Long Term కి కోచింగ్. Previous Ranks: 30, 261, 335. B.Tech/ Degree / Diploma / Inter వారికి Supply & Regular కి కోచింగ్. Maths Pass Guarantee, Hostel Facility, Krishna Nagar, KNL - 94905 42826. [L-598085]

TTC (D.ED) / TPT SEATS

■ 2016 - 17 TTC, (D.Ed), TPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. TTC కి అర్హత: ఇంటర్‌లో SC, ST 45%, BC, OC 50%. TPT కి అర్హత BA, స్పెషల్ తెలుగు, M.A (Telugu) ప్రిన్సిపల్, కర్నూలు. 93912 34134. [L-598229]

SPOKEN ENGLISH

■ NIZAMMS. ISO Certified English Training Institute. స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ & గ్రామర్ for all Competitive Exams. Near Raj Theatre, KNL. 98661 19944. [L-598201]

DISTANCE EDUCATION

■ Open 10th, ఒకే సం॥లోనే ఇంటర్, ఎలాంటి విద్యార్హత లేకున్నా Open Degree/ PG సంప్ర: 90100 16464, 73969 01351 [L-393]

Real Estate



■కర్నూలుకు అతి సమీపంలో ఓపెన్ ప్లాట్లు వాయిదాల పద్ధతిలో కలవు. గుత్తి పెట్రోల్ బంక్ నుండి 3కి.మీల దూరంలో గేటెడ్ కమ్యూనిటీ హౌసెస్ కలవు. (33x40) బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర: క్రిష్ణమూర్తి - 95330 49765. [L-598221]

■అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కర్నూలు సిటీలో సరసమైన ధరలలో ప్లాట్లు, ఇండ్లు, భూములు కొనాలన్నా, అమ్మాలన్నా సంప్ర: J.Y. శాస్త్రి - 96762 11033. [L-598155]

■కోడుమూరు - గార్గేయపురం రోడ్‌లలో తక్కువ ధరకే అప్రూవల్ కలిగిన ఓపెన్ ప్లాట్లు & ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. సంప్ర: 93938 51299 [L-598222]

PLOT FOR SALE

■కర్నూలు టౌన్ నుండి నందికొట్కూరు రోడ్డులో 30x50 కొలతలు గల 6 ప్లాట్లు అమ్మబడును. మొత్తం విస్తీర్ణం (90x100) సెంట్లు ధర 1.30 లక్షలు. 85550 90681, 94402 08838. [L-598172]

■కర్నూలు, అశోక్‌నగర్, శ్రీకృష్ణ కాలనీ నందు 12.31 సెంట్లు, తూర్పు, దక్షిణం కార్నర్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: 95736 00152. [L-598031]

■ప్లాట్లు.. ప్లాట్లు.. ఓర్వకల్లులో సోలార్ రోడ్డు హైవేకు 1.5 కి.మీ. దూరంలో నూతన వెంచర్‌లో ప్లాట్లు కలవు. సైజు: 28x40 (2-56) సెంట్లు కేవలం 1,70,000/- మాత్రమే. సెల్: 81064 22930. [L-598167]

■కల్లూరు ఎస్టేట్, పోలీస్ కాలనీలో 8/182-B ఇంటి సమీపంలో గల 5 సెంట్ల ఉత్తరం ఫేస్ ప్లాట్ నెం: 134, (సర్వే నెం: 503) అమ్మబడును. సంప్ర: 91600 16412. [L-598232]

■కర్నూలు నడిబొడ్డులో చెన్నమ్మ సర్కిల్ హైవేకు దగ్గరలో 40 అడుగుల రోడ్డుకు 50x80 సైజు, 9¼ సెంట్ల ఉత్తరం ఫేసు ప్లాటు అమ్మబడును. సెల్: 87902 62374. [L-598170]

FLAT FOR SALE

■శ్రీ సాయిబాబా అపార్ట్‌మెంట్స్‌లో కేవలం 7 లక్షలకే & 8.5 లక్షలకే సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్స్, కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ వెనుక, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 93934 84865, 88851 35679. [L-597239]

■ట్రిబుల్ బెడ్ రూం ఫ్లాట్స్ ఫర్ సేల్ కర్నూలు N.R. పేటలో మైకో కంపెనీ లైన్‌లో శ్రీ సాయి నివాస్ నందు 4 మరియు 5వ ఫ్లోర్స్ నందు 1756 sqft గల ట్రిబుల్ బెడ్ రూం ఫ్లాట్స్ అన్ని రకముల వసతులతో అమ్మకానికి కలవు. సెల్: 78937 34889. [L-598178]

■Kurnool Near Nandyal Checkpost 3 BHK deluxe Flats with wood work & Car parking with All Aminities. Total 2nd Floor 6 flats. Opp. Good Shepherd School. MS9 Sravani Heights. 99892 42603, 97013 34428 [L-598223]

■Ready to Occupay 2 BHK Apartment Rs 19.50 Lakhs Onwards, లక్ష్మీ వయోల, లక్ష్మీగార్డెన్ నందు, జోహరాపురం రోడ్డు, కర్నూలు. సెల్: 99592 50344. [L-195]

■కర్నూలు నుండి నందికొట్కూరు రోడ్‌లో సనత్‌నగర్‌లో అంజనాద్రి టవర్స్ రెసిడెన్సీలో ప్లాట్ నెం:201 2nd ఫ్లోర్ 2BHK కార్ పార్కింగ్‌తో అమ్మబడును. సంప్ర:9573377034, 9849981426 [C-617218]

HOUSE FOR SALE

■కర్నూలు, నాగిరెడ్డి రెవిన్యూ కాలనీలో కొత్తగా నిర్మించిన 3 అంతస్తుల తూర్పు, దక్షిణం కార్నర్ బిల్డింగ్ అమ్మకానికి లేదా అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 91544 37081. [L-598177]

■Ready to Occupay డోన్ రోడ్డులోని రాగమయూరి గ్రీన్ ల్యాండ్స్ నందు 3 డూప్లెక్స్ ఇండ్లు 1740, 1260 sft గల ఇల్లు అమ్మబడును. సంప్ర: 94402 90323, 72074 70747. [L-598225]

■గణేష్ నగర్, వెంకాయపల్లె ఎల్లమ్మగుడి పరిధిలలో, నంద్యాల చెక్‌పోస్టు పరిధిలో మరియు నంద్యాల రోడ్డులో కేశవరెడ్డి స్కూల్ వెనుకాల, ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకానికి కలవు. సెల్: 97045 00203. [L-598174]

■కర్నూలు N.R. పేట, రోడ్ నెం.9, ఉత్తరం ఫేసు గల 16.5x90 సైజు గల ఇండిపెండెంట్ ఇల్లు అన్ని వసతులతో అమ్మకానికి కలదు. సంప్ర: 84640 01242. [L-598028]

■కర్నూలు - నంద్యాల రోడ్‌లోని రాగమయూరి గ్రీన్ హిల్స్ ఫేజ్ - II లో అన్ని వసతులు గల డూప్లెక్స్ హౌస్ (ప్లాట్ నెం. 419) అమ్మబడును. సంప్ర: 94404 81877, 70957 67543. [L-598214]

SHOP FOR SALE

■కర్నూలు అలంకార్ ప్లాజా, పార్క్ రోడ్ నందు తూర్పు ఫేసు 3వ ఫ్లోర్‌లో ఆఫీసులకు అనుకూలమైన షాపులు నెం. 10, 11 & 12 (1008 sft) అమ్మకానికి కలవు. సంప్ర: 94419 02567 [L-598061]

LAND FOR SALE

■కర్నూలు నుండి రాజధాని రోడ్డులో 12 కి.మీ. దూరంలో గార్గేయపురం దగ్గర తూర్పు ఉత్తరం సిమెంటు రోడ్డు కల్గిన 1 ఎకరా 46 సెంట్లు, పొలం అమ్మకానికి కలదు. ధర: 60 లక్షలు, సెల్: 87902 62374. [L-598169]

అట్టపెట్టెల కంపెని అద్దె / లీజుకు

■అట్టపెట్టెల కంపెని అద్దె / లీజుకు ఇవ్వబడును. ప్రకాశంజిల్లా, మద్దిపాడు (మం), గుండ్లాపల్లి గ్రామం (గ్రోత్‌సెంటర్ నందు) గల ఫ్యాక్టరీ అద్దెకివ్వబడును ✆ 91772 69027, 99494 48033 [O-595254]

TO-LET

■సంతోష్‌నగర్ లోపల ఇంటర్నేషనల్ స్కూల్ బిల్డింగ్ పర్మిషన్‌తో, ఫర్నీచర్‌తో సహా బాడుగకు ఇవ్వబడును. అర్జెంట్‌గా సంప్ర: 77029 66308. [L-598029]

■కర్నూలు - అశోక్‌నగర్, శ్రీకృష్ణ కాలనీలో పార్కు ప్రక్కన గల 2BHK కారు పార్కింగ్, అన్ని వసతులు గల ఇల్లు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. 93940 88001 [L-598219]

■కర్నూలు, సంతోష్‌నగర్ 2వ లైన్‌లో మెయిన్ రోడ్డు, చాలా పెద్ద బిల్డింగ్, 5 ఫ్లోర్స్ కాలేజ్, స్కూల్స్, బ్యాంక్, ఆఫీసులకు అనుకూల మైనది. 10,000 sft. 94402 92960, 77029 66308. [L-598026]

■కర్నూలు బాలాజీనగర్ ఆర్చ్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 1200 sft & 1st ఫ్లోర్ 2200 sft గల బిల్డింగ్ బ్యాంక్, ఆఫీసులకు / కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్ర: 86867 77686 [L-598059]

R/E WATNED

■WANTED 10 to 100 Acres of Lands Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]

Services

■అనంతపూర్, కడప, కర్నూల్ జిల్లాలో ఉన్న LIC మైక్రోఇన్సూరెన్స్‌లో, ఏజెంట్స్ & సబ్ ఏజెంట్స్‌గా మోసపోయిన ప్రజలు అందరూ... ఫ్రీజ్ కాంటాక్ట్ ✆ 9949008425, 9848510647. K.P. రంగారావు [O-595266]

మిగతా 13 లో

'సాక్షి' హెల్త్ కేర్



GENERAL & LAPAROSCOPIC SURGEON

■డా॥ జావేద్ హుస్సేన్, MBBS, MS, (Gen.,) FAGE (Manipal), FICS, FMAS. స్పెషలిస్ట్ లాప్రోస్కోపిక్ సర్జరీ, డయాబెటిక్ ఫుట్ కేర్, పైల్స్ మొ॥ సంప్ర: S.J. హాస్పిటల్, సుంకేసుల రోడ్డు, కర్నూలు. సెల్: 98492 17882. [L-597207]

■★ Dr. M.D. జిలానీ M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం, అపెండెక్స్, మొలలు మొ॥. ★ డా॥షహీనా, (M.D.) గైనిక్ & స్త్రీ వ్యాధి నిపుణులు. K.G.N. హాస్పిటల్, K.V.R. గార్డెన్, కర్నూలు. 94417 64542. [L-597223]

ACUPUNCTURE

■డా॥ సయ్యద్ సర్వరాజ్ M.D, (ACU) BPT, DAMS అన్ని కీళ్ళ నొప్పులు, ఆస్తమా, తలనొప్పి, గ్యాస్ ప్రాబ్లమ్ మొ॥ వ్యాధులకు చికిత్స. రైల్వే స్టేషన్ మసీదు ఎదురుగా, నర్సింహారెడ్డి నగర్ కర్నూలు. 99666 47847 [L-598022]

■డా॥ ఎస్.నూర్ అహమ్మద్ (ACU) PRDAT, ప్రాక్టీషనర్స్ గ్యాస్ ట్రబుల్, కీళ్ళ నొప్పులు, సయాటిక, పర్యావులు, పైల్స్, ఎత్తు పెరగడం మొ॥. Hijama & కప్పింగ్ థెరపి, కృష్ణానగర్, SBH ప్రక్కన, కర్నూలు. 94906 01837. [L-597028]

KIDNEY SPECIALIST

■డా॥ పి.ఎల్.వెంకటపక్కిరెడ్డి MD, DM మూత్రపిండ వ్యాధి నిపుణులు, బిపి, షుగర్, సంబంధిత కిడ్నీ వ్యాధులు, కిడ్నీలో రాళ్ళు, కిడ్నీ మార్పిడి, ఆరోగ్యశ్రీ ద్వారా డయాలసిస్ నెఫ్రోస్టస్ చేయబడును. సంప్ర: స్వరణ్ కిడ్నీకేర్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 81066 51292. [L-598156]

ORTHOPEDIC SURGEON

■డా॥ రాజేష్‌కుమార్, MS, Ortho Fellowship in Joint Replacement Surgery (సన్‌షైన్ హాస్పిటల్ Hyd) విజయ డయాగ్నోస్టిక్స్ దగ్గర, గాయత్రి ఎస్టేట్ కర్నూలు. 99492 47168. [L-597204]

PHYSICIAN

■డా॥కె.చంద్రమౌళీరెడ్డి MD, Gen. MED, IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ మెడిసిన్ 10am-2pm & 5-9pm ప్రతి గురువారం ఫ్రీ షుగర్ చెకప్. సంప్ర: శ్రీ సాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 08518-230794 [L603453]

SKIN

■డా॥ ఎస్.కొండారెడ్డి, M.D., D.D., చర్మ వ్యాధుల నిపుణులు,(ప్రొఫెసర్ (Retd.) క్లినిక్ : అపోలో ల్యాబ్ దగ్గర, 3వ లైను N.R.Peta,కర్నూలు. చర్మవ్యాధులు, HIV / ఎయిడ్స్, సుఖవ్యాధులు, సెక్స్ సమస్యలు చూడబడును. 08518-228666, 89787 66142. [L-598153]

■డా॥ యం. సుబ్రమణ్య స్వామి, M.D. రాయలసీమలోనే మొట్టమొదటి సారిగా బట్టతలపై ROBOTIC FUE టెక్నిక్ ద్వారా వెంట్రుకలు అమర్చబడును. క్లినిక్: బిర్లాగేట్ బస్‌స్టాప్ ఎదురుగా, గుత్తిరోడ్, కర్నూలు. 98662 37227 / 275507 [L-597225]

మానసిక వైద్య నిపుణులు

■Dr.Hari's, Nuero Mind Clinic మానసిక ఒత్తిడి, డిప్రెషన్, యాంగ్జైటీ, టెన్షన్, మానియా, మతిమరుపు, తలనొప్పి భయాందోళనలు, నిద్రలేమి, సెక్స్ సమస్యలకు సంప్ర: విజయ డయాగ్నోస్టిక్ సెంటర్ దగ్గర, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 84999 83083 [L-597229]

AYURVEDIC

■సాయిఈశ్వర్ మల్టీస్పెషాలిటీ ఆయుర్వేద హాస్పిటల్ పంచకర్మ సెంటర్ ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద చికిత్స డా॥ ఎ. రాజేంద్ర ప్రసాద్, దేవ నగర్ రైల్వే గేట్ దగ్గర, కర్నూలు 9885945044 [L-598157]

■డా॥ జి.అమర్‌నాథ్ M.D, సయాటిక వర్యవ్యాధులు, పైల్స్, సోరియాసిస్ మొ॥గు వ్యాధులకు సంప్ర: శ్రీ వెంకటసాయి ఆయుర్వేదిక్ & పంచకర్మ హాస్పిటల్, V.R. కాలనీ, కర్నూలు - 94408 50025. [L-597244]

■యోగా ఋషి బాబా రాందేవ్ ఆశీర్వాదంతో అన్ని రకాల వ్యాధులకు ఆయుర్వేద చికిత్స డాక్టర్ కన్సల్టేషన్ ఉచితం సంప్ర: పతంజలి చికిత్సాలయం,పాత కంట్రోల్ రూం దగ్గర, కొత్త సర్కిల్, కర్నూలు. 98856 22516, 226641 [L-603381]

సంతానం లేని వారికి శుభవార్త!

■Dr. మిద్దె శ్రీనివాసులు M.B.B.S., M.S., Gen. Sur. D.G.O. సంతానం లేని దంపతులు అతి తక్కువ ఖర్చుతో మాడ్యగ్ర ట్రీట్‌మెంట్ తీసుకొని సంతాన ఫలితం పొందిన వారు 609 మంది. (1-5 సం॥ వారు 444, 6-10 సం॥ల వారు-116. 11-15 సం॥ల వారు-38, 16-25 సం॥ లవారు- 11) కాన్పులు, సిజేరియన్, హిస్ట రెక్టమి, ట్యూబెక్ట మి, వాసెక్టమి, ట్యూబో ప్లాస్టి, అపెండెక్టమి, వరిబీ జము, వెరికోసిల్, రొమ్ముగడ్డలు, హెర్నియా వ్యాధులకు ఆపరేషన్లు తక్కువ ఖర్చుతో చేయబడు ను. సంప్ర: లక్ష్మీశ్రీనివాస హాస్పిటల్, సర్వేపల్లి స్కూల్‌లైన్, క్రిష్ణానగర్, కర్నూలు. 98480 76085. [L-598063]

GYNECOLOGY

■డా॥కె.అరవింద MBBS, DNB, OBG గైనిక్ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. సా॥5-9 వరకు సంప్ర: శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 08518-230794 [L-603452]

CHILDREN & SKIN SPECIALIST

■డా॥ N. శ్రీనివాసులు రెడ్డి M.D, D.C.H., చిన్న పిల్లలు & చర్మ వ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp బాలాజి నర్సింగ్ హోమ్, N..R. పేట, కర్నూలు. ఫోన్: 08518 -225031, సెల్: 98491 46647. [L-598021]

ENDOCRINOLOGIST & DIABETOLOGIST

■Dr. G.రాజగోపాల్ M.D,D.M, ఎండోక్రైనాలజీ, ఎండోక్రైనాలజిస్ట్ & షుగర్ వ్యాధి నిపుణులు. సంప్ర: శ్రీ రిధి ఎండోక్రైన్ & డయాబెటిస్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్, N.R. పేట, కర్నూలు. 94405 81259, 95533 99402. [L-597228]

■డా॥పి.శ్రీనివాసులు, MD.DM (PGI చండీఘర్) రాయలసీమలో సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్&షుగర్ వ్యాధి నిపుణులు.వంశీ డయాబెటిక్, ఎండోక్రైన్&మెటబ్రిట్ సెంటర్, విశ్వభారతి హాస్పిటల్ ప్రక్కన. గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 229922, 234567, 93933 95515 [L-597227]

CANCER SPECIALIST

■డా॥ బి.రవీంద్ర బాబు. M.S. Mch Surgical Oncology, క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు. (రాయలసీమలో ఏకైక క్యాన్సర్ సర్జన్. సంప్ర: రవీస్ క్యాన్సర్ కేర్, N.R. పేట, శ్రీలక్ష్మి మెడికల్స్ బజార్స్ పైన, కర్నూలు. 88975 39376. [L-597224]

JOINT REPLACEMENT SURGEON

■ EMPLOYEES HEALTH SCHEME (ఉద్యోగ) ద్వారా "ఉచితంగా" కీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేయబడును. డా॥K.N.రవిప్రసాద్, M.S. ORTHO, Fellowship in Joint Replacements (DEPUY), శ్రీత ఆర్థోపెడిక్ సెంటర్, డా॥ W.సీతారాం క్లినిక్ ఎదురుగా, ధర్మపేట రోడ్, కర్నూలు.98852 94636 [L-597226]

12వ పేజీ తరువాయి

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చెంచు గిరిజన భూముల పరిశీలన



గిరిజనుల ద్వారా వివరాలు తెలుసుకుంటున్న పీఓ జే. వెంకటమురళి

శ్రీశైలంప్రాజెక్ట్: చెంచు గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను శనివారం ఐటీడీఏ పీఓ జె.వెంకట మురళి పరిశీలించారు. శ్రీశైలంలోని మేకలబండ ప్రాంతంలో నివసిస్తున్న చెంచు గిరిజనులు మల్లమ్మ కన్నీరు వద్ద సాగు చేసుకుంటున్న 41 ఎకరాల భూమిని అటవీ భూ హక్కుల చట్టం కింద గతంలో వారికి అందజేశారు. వాటిని వ్యవవసాయానికి అనువుగా తీర్చిదిద్దేందుకు పీఓ ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద భూమి అభివృద్ధి పనులును చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా భూములను పరిశీలించారు.

రేపు ప్రయివేటు స్కూళ్లు బంద్

కర్నూలు సిటీ: నగరంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణలో జిల్లా ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకులు చేసిన దాడికి నిరసనగా ఈ నెల 21వతేదీన ప్రయివేటు స్కూళ్ల బంద్‌కు పిలుపునిచ్చినట్లు సంఘం జిల్లా కార్యదర్శి జి.పుల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసరెడ్డిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి ప్రయివేటు స్కూళ్ల యజమానులకు రక్షణ కల్పించాలని కోరారు.

ఉద్యాన వనాల ఏర్పాటుకు స్థల పరిశీలన



ఎల్లార్తి చెరువు కట్టను పరిశీలిస్తున్న అడిషనల్ పీడీ మహ్మద్ రసూల్, తదితరులు

హొళగుంద: ఊరూరా ఉద్యాన వనం, ఊట కుంటల ఏర్పాటులో భాగంగా చెరువు కట్టలపై మొక్కల నాటడంతో పాటు పార్కుల ఏర్పాటుకు కావాల్సిన స్థలాల కోసం ఐడబ్ల్యూ ఎంపీ అడిషనల్ పీడీ మహ్మద్ రసూల్, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాసులు హొళగుంద మండలంలో పర్యటించారు. ఎల్లార్తి, నెరణికి, సుళువాయి గ్రామాల్లో శనివారం చెరువు కట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. ఊట కుంటల ఏర్పాటు, కలిగే ప్రయోజనాలు, ఇతర అంశాలను స్థానికులకు వివరించారు. త్వరలో పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని టెక్నికల్ సిబ్బందికి సూచించారు. వారి వెంట ఎల్లార్తి సర్పంచ్ సునిత, దర్గా నిర్వాహకుడు మల్లికార్జున, సుళువాయి సర్పంచ్ బృందావనమ్మ తదితరులున్నారు.

ఆదోని యార్డులో వంటశాల ఏర్పాటు



వంట సామగ్రిని దింపుతున్న సిబ్బంది

ఆదోని అగ్రికల్చర్: ఆదోని మార్కెట్ యార్డులో రైతుల కోసం అమలు చేస్తున్న రూ. 10కే భోజనం పథకం కోసం యార్డులోనే వంటశాల ఏర్పాటు చేసినట్లు సెక్రటరీ రామారావు తెలిపారు. ఇందుకు సంబంధించిన వంట సామగ్రి శనివారం యార్డుకు చేరింది. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ వంటశాలను సెప్టెంబర్ 1 న ప్రారంభిస్తామని తెలిపారు. యార్డులో అమలు చేస్తున్న భోజన పథకానికి అవసరమైన భోజనాన్ని ఇస్కాన్ వాళ్లు కర్నూలు నుంచి సరఫరా చేస్తున్నారని, ఈ కారణంగా ఆలస్యం కావడం, భోజనం చల్లారిపోవడం తదితర సమస్యలున్నాయన్నారు. అలా కాకుండా రైతులకు వేడివేడి భోజనం అందించేందుకు రూ. 7లక్షలతో యార్డులోనే వంటశాల నిర్మాణం చేపట్టామని తెలిపారు. రూ.17 లక్షలతో వంటకు అవసరమైన అధునాతన సామగ్రి తెప్పించామన్నారు. సీజన్‌లో మార్కెట్‌యార్డుకు పంట ఉత్పత్తుల అమ్మకానికి సుమారు 2 వేల మంది రైతులు రావచ్చని, వారిని దృష్టిలో పెట్టుకొని సామగ్రిని తెప్పించామని తెలిపారు.

డీసీఓ చేతుల్లో ప్రగతి భవిష్యత్తు

– 1వ తేదీన కుటుంబ సభ్యులతో నిరాహార దీక్ష
– ప్రగతి మహిళా పరస్పర సంఘం మాజీ సీఈఓ చాంద్‌బాషా



కర్నూలు (అర్బన్): ప్రగతి మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం భవిష్యత్తు జిల్లా కో ఆపరేటీవ్ అధికారి సుబ్బారావు చేతుల్లోనే ఉందని సంఘం మాజీ సీఈఓ చాంద్‌బాషా అన్నారు. శనివారం మయూరి హోమ్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాంద్‌బాషా మాట్లాడుతూ సంఘం సభ్యులను తప్పుదోవ పట్టించేందుకు ప్రస్తుత సీఈఓ షకీలా ధర్నా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న పాలక వర్గం పదవి కాలం ఈ ఏడాది జూలైతో పూర్తయినా ఇంకా వారి మాటలకు డీసీఓ విలువ ఇవ్వడం దారుణమన్నారు. గతంలో తనపై రూ.3.30 కోట్లు అవినీతి ఆరోపణలు చేశారన్నారు. విచారణకు సంబంధించిన నివేదికను ఇప్పటి వరకు తనకు ఇవ్వలేదన్నారు. సర్వసభ్య సమావేశం నిర్వహిస్తే వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పారు. తనపై, తన కుటుంబంపై వస్తున్న ఆరోపణలను నిరూపించుకునేందుకు, సర్వసభ్య నిర్వహణకు సెప్టెంబర్ 1వ తేదీన కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపడుతున్నట్లు చెప్పారు.

కూరగాయల ధరలు

టమాట రూ.36, వంకాయ రూ.30–34, బెండకాయలు రూ.16, పచ్చిమిర్చి రూ.20–24, కాకరకాయలు రూ.18, బీరకాయలు రూ.12, క్యాలీఫ్లవర్ రూ.36, క్యారెట్ రూ.60, క్యాబేజీ రూ.24, బీన్స్ రూ.50, దొండకాయలు రూ.12, ఆలుగడ్డలు రూ.20, ఉల్లిగడ్డలు రూ.22–26, చౌళకాయలు రూ.18, బుడంకాయలు రూ.14, సోరకాయలు రూ.10, దోసకాయలు రూ.14, చిక్కుడు రూ.34, బీట్‌రూట్ రూ.38, ముల్లంగిగడ్డలు రూ.20, అల్లం రూ.60, క్యాప్సికం రూ.46, తమలపాకులు(సట్ట) రూ.35, కరివేపాకు రూ.40, నిమ్మకాయలు (డజన్) రూ.18–24, మునగకాయ (ఒకటి)రూ.4

సి.క్యాంప్ రైతుబజార్ : 273493
కొత్త పేట రైతుబజార్ : 220685

బంగారం, వెండి ధరలు

24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.29,910గా ఉంది. 22 క్యారెట్ల ఆర్నమెంట్ బంగారం 10 గ్రాముల ధర రూ.27,580గా ఉంది. వెండి 10 గ్రాముల ధర రూ.410లుగా, కిలో ధర రూ.40,230గా ఉన్నట్లు జ్యువెలరీ వ్యాపార వర్గాలు తెలిపాయి.

గుడ్లు, మాంసం ధరలు

పొట్టేలు మాంసం	రూ.440
హోల్‌సేల్(లైవ్)	రూ.85
డ్రెస్డ్ చికెన్	రూ.140
స్కిన్‌లెస్ చికెన్	రూ.160
గుడ్లు (100)	రూ.340
గుడ్లు (డజన్)	రూ.40

పైపులైన్ పనులు వేగవంతం చేయండి

- కౌన్సిల్ హాలును ఆధునికీకరించాలి
- సమన్వయంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలి
- వివిధ శాఖల అధికారులతో కమిషనర్ హరినాథ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ డాక్టర్ సి.బి. హరినాథ్‌రెడ్డి

కర్నూలు (టౌన్):

నగరంలో రూ.56 కోట్లతో అమృత్ స్కీమ్ కింద చేపట్టిన మంచి నీటి పైపులైన్ పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ సి.బి. హరినాథ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక నగరపాలక కౌన్సిల్ హాలులో వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు ప్రతిరోజు ఏదో ఒక పని మీద ప్రజలు వస్తుంటారని చెప్పారు. వచ్చిన వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. అధికారుల మధ్య సమన్వయం ఉంటే సమస్య త్వరితగతిన పరిష్కారమవుతుందన్నారు. నగరంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కేసీ కెనాల్ తరహాలోనే హంద్రీనదిలో పూడిక తీత పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు పురసేవా యాప్ పై అవగాహన కల్పించాలన్నారు. కౌన్సిల్ హాలును అధునికీకరించాలని చెప్పారు. సమావేశంలో నగరపాలక డిప్యూటీ కమిషనర్ పాండురంగారావు, అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, ఆరోగ్యశాఖ అధికారి వీరశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమణమూర్తి పాల్గొన్నారు.

మహానందీశ్వరుడి సన్నిధిలో ఎంపీ


మహానందిలో బుట్టా రేణుక

మహానంది: క్షేత్రంలో శనివారం పలువురు ప్రముఖులు పూజలు నిర్వహించారు. కర్నూలు పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక ఆలయానికి స్వామి అమ్మవార్ల దర్శనార్థం రాగా ఆలయ సూపరింటెండెంట్ అన్నెం ఈశ్వర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సురేంద్రనాథ్‌రెడ్డి స్వాగతం పలికారు. ఆమె కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు. అలాగే ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆతుకూరి ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర గుప్త, జీహెచ్‌ఎంసీ ఐటీ వింగ్ ప్రసిడెంట్ పట్టా ప్రియ, తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శి విష్ణుప్రియా రెడ్డి మహానందికి వచ్చారు. మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆలయంలో పూజలు చేపట్టారు.

ఫొటోగ్రాఫర్ లేకుండా కార్యాలు జరగవు

కల్లూరు: నేటి సమాజంలో ఫొటోగ్రాఫర్ లేకుండా కార్యాలు జరగడం లేదని, అత్యంత ప్రధానమైన వృత్తి ఫొటోగ్రఫీ అని రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య అన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని స్థానిక కల్లూరులోని శ్రీఆదిత్య విద్యానిలయం ఆవరణలో కల్లూరు వీడియో, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పుల్లయ్య మాట్లాడుతూ అసోసియేషన్ ద్వారా ప్రతి నెల సామాజిక సేవలు అందిస్తున్న ఎస్‌కే బాషాను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. సేవలో భాగస్వాములవుతున్న ప్రతి ఫొటో, వీడియో గ్రాఫర్‌ను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్‌రెడ్డి, శంకరశర్మ, మల్లికార్జున, సీపీఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఫిరోజ్, అల్లిపీర, టీడీపీ నాయకులు కేతూరు మధు, శ్రీఆదిత్య విద్యానిలయం అధినేత వాసుదేవయ్య, బీజేపీ నాయకులు జి.ఎస్.నాగరాజు, కేవీఆర్ స్కూల్స్ అధినేత శ్రీనివాసరెడ్డి, ఫొటోగ్రాఫర్లు విశ్వనాథ్, సుధాకర్, మధు, రాజు, జయన్న, చిన్నా, తేజ, తదితరులు పాల్గొన్నారు.

దారి ఇలా.. నడిచేదెలా!

- పెద్దపాడు ఆదర్శపాఠశాలకు వెళ్లాలంటే నరకమే



పెద్దపాడు ఆదర్శ పాఠశాలకెళ్లే రోడ్డు దుస్థితి (ఇన్‌సెట్‌లో) బురదలో నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు

పెద్దపాడులోని ఆదర్శ పాఠశాలకు వెళ్లే రహదారి ఇది. నల్ల రేగడి నేల కావడంతో ప్రతి రోజు కురుస్తున్న చిన్న పాటి వర్షానికి చిత్తడిగా మారుతోంది. ఏమాత్రం ఆదమరిచినా జారి పడాల్సిందే. అధికారులు స్పందించి సీసీ రోడ్డు వేస్తే రాకపోకలకు ఇబ్బంది ఉండదని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. –కల్లూరు

నగరాన్ని గ్రీన్‌సిటీ చేద్దాం


మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న వైద్యులు, అధికారులు

కర్నూలు(హాస్పిటల్): నగరంలో మొక్కలు విరివిగా నాటి గ్రీన్‌సిటీగా చేయాలని కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ హరినాథరెడ్డి చెప్పారు. శనివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ మేరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. అడవులు అంతరించిపోవడంతోనే వర్షాభావ పరిస్థితులు తలెత్తాయన్నారు. ఈ పరిస్థితులు పోవాలంటే పచ్చదనం పెరగాలన్నారు. కార్యక్రమంలో కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీఎస్ రామప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహులు, ఇన్‌చార్జ్ సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ శ్రీరాములు, ప్రొఫెసర్ డాక్టర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవాపై తూము ఏర్పాటుచేయాలి


తొగర్చేడు వద్ద హంద్రీనీవా కాలువను పరిశీలిస్తున్న రైతు సంఘాల నాయకులు సోమన్న, వెంకటరాముడు, కృష్ణ

కల్లూరు: హంద్రీనీవా కాలువపై తొగర్చేడు వద్ద తూము ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శులు బి. సోమన్న, కె. వెంకటరాముడు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు హంద్రీనీవా కాలువపై తూము ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించేందుకు శనివారం రైతు సంఘాల నాయకులు తొగర్చేడు వరకు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవా కాలువపై తూము ఏర్పాటుచేయడం వల్ల హంద్రీనదిలోకి నీటి ప్రవాహం వస్తుందన్నారు. నదిలో నీటి ప్రవాహం రాకతో కల్లూరు మండలంలోని నదీ పరివాహక ప్రాంతాలకు తాగు, సాగునీరు పుష్కలంగా లభిస్తుందన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు జరుగుతున్న ఈ సమయంలోనే అధికారులు స్పందించి తూము ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహిద్దాం

– ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సంఘ్ చాలక్ రఘురామయ్య

కర్నూలు (టౌన్): ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందామని ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘ్ చాలక్ రఘురామయ్య పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక బుధవార పేటలోని కేశవ మెమోరియల్ పాఠశాలలో గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 వ తేదీ నుంచి కర్నూలు నగరంలో గణేష్ ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో గణేష్ మహోత్సవ కేంద్ర సమితి నాయకులు బాలసుబ్రమాణ్యం, సందడి సుధాకర్, కిష్టన్న, కాళింగి నరసింహ వర్మ పాల్గొన్నారు.

ఇన్‌చార్జీలే దిక్కు!



ఇదీ వైద్య ఆరోగ్యశాఖ దుస్థితి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో కీలక పోస్టులన్నీ ఖాళీగా మారాయి. ఇన్‌చార్జ్జీల పాలనలో ఈ శాఖ కొట్టుమిట్టాడుతోంది. అసలు, కొసరు పని చేయలేక అధికారులు, ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఫలితంగా వివిధ జాతీయ కార్యక్రమాల అమల్లో జిల్లా రాష్ట్రంలోనే అట్టడుగుకు చేరింది.

- డీఎంహెచ్‌ఓతో సహా అందరూ ఇన్‌చార్జ్జీలే
- ముందుకు కదలని కార్యక్రమాలు
- రాష్ట్రంలో అట్టడుగుకు చేరిన జిల్లా ప్రగతి

కర్నూలు(హాస్పిటల్):

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో కొంత కాలంగా జిల్లా పోస్టులు ఒక్కొక్కటిగా ఖాళీ అవుతూ వస్తున్నాయి. కీలకమైన డీఎంహెచ్‌వో పోస్టు ఇన్‌చార్జ్జీలచే కొనసాగుతోంది. మధ్యలో కొంత కాలం డాక్టర్ స్వరాజ్యలక్ష్మి పూర్తి బాధ్యతలతో వచ్చినా ఆమెపై ఏసీబీ దాడుల నేపథ్యంలో వెళ్లిపోయారు. ఆ తర్వాత వచ్చిన డాక్టర్ మీనాక్షి మహదేవ్ సైతం ఓ ఆసుపత్రికి అనుమతి ఇచ్చేందుకు గాను డబ్బులు తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. దీంతో చిత్తూరు జిల్లాకు అదనపు డీఎంహెచ్‌ఓగా బదిలీ అయిన డాక్టర్ వై. నరసింహులును నాలుగు నెలల నుంచి ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఇక ఆరు నెలలుగా అదనపు డీఎంహెచ్‌ఓ పోస్టు ఖాళీగా ఉంది. ఆ పోస్టులో కొనసాగిన డాక్టర్ రాజాసుబ్బారావు ఉద్యోగ విరమణ చేయడంతో ఇప్పటిదాకా ఆ పోస్టులో ఎవ్వరూ రాలేదు. దీంతో అడిషనల్ డీఎంహెచ్‌ఓ నిర్వహించే కుటుంబ సంక్షేమ కార్యక్రమాలన్నీ కుంటుపడ్డాయి. ఈ పోస్టుతో పాటు ఎయిడ్స్ అండ్ లెప్రసీ విభాగం అడిషనల్ డీఎంహెచ్‌ఓ పోస్టు సైతం కొన్ని నెలలుగా ఖాళీగా ఉంది. ఈ కారణంగా ఈ శాఖ ఉందా లేదా అన్నట్లుగా జిల్లాలో ఉంది. ఎయిడ్స్, లెప్రసీ కార్యక్రమాల నిర్వహణ సరిగ్గా లేక అభివృద్ధి సూచికలో అట్టడుగుకుచేరుకుంది.

అట్టడుగు స్థాయికి జిల్లా

డీఎంహెచ్‌ఓతో పాటు కీలక పోస్టులన్నీ ఖాళీగా మారడంతో జిల్లాలో ప్రభుత్వ, జాతీయ కుటుంబసంక్షేమ కార్యక్రమాలు మందగించాయి. వీటిని నిర్వహించేందుకు అధికారులు లేకపోవడంతో కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. దీనికితోడు కింది స్థాయి పోస్టులు సైతం పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉండటంతో క్షేత్రస్థాయిలోనూ పనులు సాగడం లేదు. ఉన్న వారిపై అదనపు భారం పడుతుండటం, మరికొందరిని డిప్యుటేషన్ల పేరిట ఇతర ప్రాంతాలకు పంపించడంతో పాలన అదుపు తప్పింది. ఫలితంగా జాతీయ సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి నెలా రాష్ట్రంలో జిల్లా 11 నుంచి 13వ స్థానాల్లో కొనసాగుతోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కీలక స్థానాలను భర్తీ చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

జిల్లా స్థాయి పోస్టులన్నీ ఖాళీనే...!

సివిల్‌సర్జన్లు నిర్వహించే డీఎంహెచ్‌ఓ, అడిషనల్ డీఎంహెచ్‌ఓ పోస్టులే కాక ఇతర జిల్లా స్థాయి పోస్టులన్నీ ఖాళీగా మారాయి. జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల బాధ్యతలను నిర్వహించే డీఎంహెచ్‌ఓ, ప్రభుత్వ ప్రసార కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలు, అమలును చూసే మాస్ మీడియా అధికారి(డెమో), డిప్యూటీ డెమో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటు జిల్లామొత్తంగా వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు గురించి గణాంకాల ద్వారా ప్రభుత్వానికి నివేదించే డిస్ట్రిక్ట్ స్టాటిస్టికల్ ఆఫీసర్, ఏఎస్‌ఓ ఇమ్యునైజేషన్, ఏఎస్‌ఓ ఫ్యామిలీ వెల్ఫేర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో కార్యక్రమాల వివరాలను సకాలంలో ప్రభుత్వానికి పంపించే నాథుడు కరువయ్యారు. అలాగే జిల్లాలో జనన, మరణ వివరాల నమోదు కార్యక్రమాలను రిజిస్టర్ చేసుకుంటూ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు పంపించే డీపీహెచ్‌ఎన్‌ఓ పోస్టు కొన్ని నెలలుగా ఖాళీగా ఉంది. ఇక మూడు నెలల క్రితం సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇప్పటి వరకు ఎవ్వరినీ నియమించలేదు. ప్రస్తుతం డాక్టర్ శ్రీదేవి ఇన్‌చార్జ్జీగా వ్యవహరిస్తున్నారు. వీరితో పాటు ఆదోని, సున్నిపెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పోస్టులు కొంతకాలంగా ఖాళీగా మారాయి.

21న ఈరన్న పల్లకోత్సవం

కౌతాళం: శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా చివరి సోమవారం ఈనెల 21న స్వామి పల్లకోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాలక మండలి చైర్మన్ చెన్న బసప్ప, ఈఓ మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కోసిగి మండలంలోని కందూరు గ్రామ శివారులోని తుంగభద్రనదిలో స్వామి వారి విగ్రహాన్ని నదిజలాలతో జలాభిషేకం చేస్తారన్నారు. అనంతరం ఊరేగింపుగా స్వామి సన్నిధికి చేర్చడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తిరుగు ప్రయాణంలో తిప్పలదొడ్డి, కరణి, మల్లనహట్టి, చిరుతపల్లి మీదుగా ఉరుకుందకు పల్లకి చేరుతుందన్నారు. గ్రామ శివారుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఈ ఉత్సవం ముగుస్తుందన్నారు. శనివారం తుంగభద్ర నది వద్ద స్వామివారి గంగపూజ, అభిషేకం కోసం స్థలాన్ని పరిశీలించారు.

మునిసిపల్ కార్మికుల పొట్టకొట్టొద్దు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో ఏఐటీయూసీ నాయకులు



కర్నూలు (టౌన్): మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పొట్టకొట్టే జీవో 279 ని వెంటనే రద్దు చేయాలి.. పారిశుద్ధ్య సేవలను ప్రైవేటుకు అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై ఈనెల 22 న చేపడుతున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శనివారం సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. 010 పద్దు కింద కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నగరకార్యదర్శి రామకృష్ణారెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి పాల్గొన్నారు.

కోర్టు తీర్పు ఉల్లంఘన

- ఆర్‌యూలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలను రద్దు చేసిన కోర్టు
- తీర్పు ఇచ్చిన మరుసటి రోజే వేతనాలు చెల్లించిన యూనివర్సిటీ
- వీసీ, రిజిస్ట్రార్ల నుంచి వసూలు చేయాలని పిటీషనర్ల డిమాండ్

కర్నూలు (ఆర్‌యూ): రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ వై.నరసింహులు, రిజిస్ట్రార్ అమర్‌నాథ్ కోర్టు తీర్పును ఉల్లంఘించారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం చెల్లదని, రద్దు చేయాలని హైకోర్టు శుక్రవారం తీర్పు ఇచ్చింది. ఈ నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకుని నియామకం పొందిన వారంతా అనర్హులని తేల్చింది. కోర్టు తీర్పు వార్తను పత్రికల్లో ప్రచురితమైనా అధికారులు పట్టించుకోలేదు. తీర్పు వెలువడిన మరుసటి శనివారమే 39 మంది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఒక్కొక్కరికి రూ. 35 వేల మేరకు వేతనం అందజేసింది. కాగా వీరందరినీ తీసివేయకుండా పేపర్‌వైజ్ గెస్ట్ ఫ్యాకల్టీలుగా నియమించడానికి సన్నాహాలు చేస్తున్నారు. కాగా వీరికి చెల్లించిన వేతనాలను వీసీ, రిజిస్ట్రార్ల నుంచి వసూలు చేయాలని డిమాండ్ చేస్తూ పిటిషనర్లు కోర్టుకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

జీతాల్లోనూ వ్యత్యాసం...

వాస్తవానికి పదహారేళ్ల నుంచి పనిచేస్తున్న కొందరి అధ్యాపకులకు రూ.30 వేలు ఇచ్చారు. కేవలం ఒక్క నెల మాత్రమే పనిచేసిన వారికి రూ.35 వేలు జీతాలు ఇవ్వడం పట్ల అధ్యాపకులపై పక్షపాతాన్ని ప్రదర్శించారు. కొందరు కోర్టుకెళ్లడానికి సిద్ధపడుతున్నారు.

విద్యార్థులకు ఇబ్బంది కలుగకూడదని కొనసాగిస్తాం

అధ్యాపకులు లేకుంటే విద్యార్థుల విద్యాభ్యాసం కుంటుపడుతుంది. వారిని తొలగించకుండా గెస్ట్ ఫ్యాకల్టీలుగా తీసుకుంటాం. కోర్టు తీర్పు కాపీ మాకు అందలేదు. వైస్ చాన్స్‌లర్ నిర్ణయం మేరకు కోర్టు తీర్పును అమలు చేస్తాం. పని చేసిన అధ్యాపకులకు నెల జీతం ఇచ్చాం. – రిజిస్ట్రార్ అమర్‌నాథ్

వాల్మీకుల తిరుగుబాటు దీక్షను అడ్డుకున్న పోలీసులు

నంద్యాలరూరల్: నంద్యాల బస్టాండ్ సమీపంలోని వాల్మీకి మహర్షి విగ్రహం ఎదుట చేపట్టిన వాల్మీకుల తిరుగుబాటు దీక్షను శనివారం పోలీసులు అడ్డుకున్నారు. వీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుబాష్‌చంద్రబోస్‌తో పాటు 200 మంది వీఆర్‌పీఎస్ నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. అరెస్ట్‌కు నిరసనగా త్రీటౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట వాల్మీకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించే అంశంపై కచ్చితమైన కాల పరిమితి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం హామీ ఇవ్వకుంటే నియోజకవర్గంలో 20వేల మంది ఓటర్లను ఓటు అడిగే హక్కు కోల్పోతారన్నారు. లేదంటే ఈనెల 23వ తేదీన వాల్మీకులు ఓటుతో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడూరు గిడ్డయ్య, నాయకులు సుబ్బన్న, బాలవెంకటేష్, సురేష్, ఉమామహేష్, వెంకటరమణ, మురళీ, రాములు, మహేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న వాల్మీకులు

'గులాబీ' పురుగు నివారణకు విజ్ఞాన వాహనం

– పచ్చ జెండా ఊపి ప్రారంభించిన జేడీఏ

కర్నూలు(అగ్రికల్చర్): పత్తిలో రోజురోజుకు తీవ్రమవుతున్న గులాబీ రంగు పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పించేందుకు సంచార విజ్ఞాన వాహనాన్ని ఏర్పాటు చేశారు. బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం, కర్నూలు మార్కెట్ యార్డులోని డాట్ సెంటరు, రిలయన్స్ పౌండేషన్‌లు సంయుక్తంగా రైతులకు గులాబీరంగు పురుగు నివారణకు సంచార విజ్ఞాన వాహనాన్ని ఏర్పాటు చేశారు. దీనిని శనివారం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేడీఏ ఉమామహేశ్వరమ్మ పచ్చ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేడీఏ మాట్లాడుతూ... గులాబీరంగు పురుగు నివారణకు రైతులు సామూహికంగా లింగాకర్షక బుట్టలు వాడి పురుగు ఉనికిని గుర్తించాలన్నారు. సంచార విజాన వాహనం ద్వారా జిల్లా వ్యాప్తంగా పత్తి ఎక్కువగా సాగు చేసిన అన్ని మండలాల్లో పురుగు నివారణపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సంచార విజ్ఞాన వాహనం ద్వారా ఎమ్మిగనూరు, గోనెగండ్ల తదితర మండలాల్లో రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బనవాసి కేవీకే ప్రదాన శాస్త్రవేత్త డాక్టర్ నరసింహులు, డాట్ సెంటరు కోఆర్డినేటర్ సుజాతమ్మ, డాట్‌సెంటరు శాస్త్రవేత్త శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సంచార విజ్ఞాన వాహనాన్ని ప్రారంభిస్తున్న జేడీఏ ఉమామహేశ్వరమ్మ

జిల్లాలో మోస్తరు వర్షం

- నందికొట్కూరులో అత్యధికంగా 40 మి.మీ వర్షపాతం నమోదు
- 64శాతం భూముల్లో పంటల సాగు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలోని వివిధ మండలాల్లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు మోస్తరు వర్షాలు కురిశాయి. భారీ వర్షాలు లేక పోయినప్పటికి జిల్లా వ్యాప్తంగా వర్షాధారం కింద సాగు చేసిన పంటలకు ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నందికొట్కూరులో అత్యధికంగా 40మి.మీ వర్షపాతం నమోదైంది. కోసిగి 28.2, గోనెగండ్ల 28.2, జూపాడుబంగ్లా 26.2, పెద్దకడుబూరు 21.6, పగిడ్యాల 19.4, ఎమ్మిగనూరు 19.4, పాములపాడు 13.4, వెలుగోడు 12.8, ఆత్మకూరు 10.4, మంత్రాలయంలో 10.2 మి.మీ ప్రకారం వర్ష పాతం నమోదైంది. వివిధ మండలాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. ఇంతవరకు విత్తనం పడని ఎర్ర, నల్ల నేలల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టారు. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు 6,36,424 హెక్టార్లు ఉండగా ఇప్పటి వరకు 4.04 లక్షల (64శాతం) హెక్టార్లు మాత్రమే పంటలు సాగయ్యాయి. జిల్లా మొత్తం మీద 6.5 మిమీ వర్షపాతం నమోదైంది. ఆగస్టు నెల సాధారణ వర్షపాతం 135 మి.మీ ఉండగా ఇప్పటి వరకు 69.9 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదైంది.

మక్కా యాత్ర పవిత్రమైనది

కర్నూలు (ఓల్డ్‌సిటీ): మక్కా యాత్ర పవిత్రమైందని జిల్లా హజ్ కమిటీ కార్యదర్శి నాయబ్ సలీం తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక భాగ్యనగర్‌లోని అల్‌హరమైన్ టూర్స్‌అండ్‌ట్రావెల్స్ హజ్–ఒ–ఉమ్రా గ్రూప్ సంస్థ వారు హజ్‌యాత్రికులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. హజ్ యాత్ర చేసే విధానంతో పాటు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఎ.ఆసిఫ్‌పాషా హజ్‌యాత్రికులకు సూట్‌కేసులు, బ్యాగులు పంపిణీ చేశారు.

హజ్ యాత్రికులకు వీడ్కోలు

హజ్ యాత్రికులు 22వ తేదీ శంషాబాద్‌లోని విమానాశ్రయంలో ఫ్లైట్ ఎక్కాల్సి ఉండటంతో జిల్లాలోని పలు ప్రాంతాల యాత్రికులు హైదరాబాదులోని హజ్‌హౌస్‌కు శుక్ర, శని వారాల్లో బయలుదేరి వెళ్లారు. శుక్రవారం రాత్రి కర్నూలు నగరంలోని జామియా మసీదులో మౌలానా జుబేర్‌అహ్మద్‌ఖాన్ రషాదీ బయాన్, దువా అనంతరం 105 మంది హజ్‌యాత్రికులు బయలుదేరి వెళ్లారు. యాత్రను జిల్లా హజ్ కమిటీ అధ్యక్షుడు నూర్‌అహ్మద్‌ఖాన్ ప్రారంభించారు. కార్యక్రమంలో రాయలసీమ హజ్‌కమిటీ అధ్యక్షుడు అబ్దుర్రహ్మాన్‌ఖాన్, జిల్లా హజ్ కమిటీ కార్యదర్శి సలీం, సంయుక్త కార్యదర్శి అష్వాక్‌హుసేని పాల్గొన్నారు.

స్టాక్‌పాయింట్ ఇన్‌చార్జ్ మరోసారి మార్పు

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలులోని సివిల్ సప్లయి స్టాక్ పాయింట్ ఇన్‌చార్జ్‌ని మరో సారి మార్పు చేశారు. ఇది వరకు ఉషారాణిని స్టాక్ పాయింట్ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. తాజాగా రెవెన్యూ శాఖకు చెందిన డిప్యూటీ తహసీల్దారు నాగమణిని స్టాక్ పాయింట్ ఇన్‌చార్జ్‌గా నియమించారు. ప్రస్తుతం నాగమణి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్నారు. ఈమెను జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కర్నూలు స్టాక్ పాయింట్ ఇన్‌చార్జ్‌గా డిప్యుటేషన్‌పై నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

శ్రీరంగనాథుడికి ప్రత్యేక పూజలు


పెరవలి (మద్దికెర): పెరవలి గ్రామంలో వెలసిన శ్రీరంగనాథుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారిని అలంకరించి బిందెసేవ, అష్టోత్తర నామార్చన, కుంకుమార్చన చేశారు. అనంతరం స్వామి ఉత్సవమూర్తులను పల్లకీలో కొలువుంచి ఊరేగించారు. పలువురు భక్తులు స్వామిని దర్శించుకొని పూజలు చేశారు.


పూజలందుకుంటున్న రంగనాథుడు

సర్వర్ సతాయింపు

- ఈసీలకు బ్రేక్
- మూడు రోజులుగా వినియోగదారులకు తప్పని ఇబ్బందులు
- దృష్టి సారించని అధికారులు





జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం, (ఇన్‌సెట్) ఈసీలు రావడం లేదంటూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు

కర్నూలు (టౌన్): రిజిస్ట్రేషన్ల శాఖలో సాంకేతిక సమస్యలు వెంటాడుతున్నాయి. నెలలో రెండు, మూడు రోజులు సర్వర్ సమస్య రావడం.. రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు తలెత్తడం రివాజుగా మారింది. తాజాగా మూడు రోజులుగా కర్నూలు సబ్‌రిజిస్ట్రేషన్, రెండు రోజులుగా కల్లూరు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సాంకేతిక సమస్యల వల్ల నానుతోంది. అధికారులు సరైన సమయంలో స్పందించకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.

మూడు రోజులుగా 'ఈసీ' లకు బ్రేక్

మూడు రోజులుగా కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కంప్యూటర్‌లో సాంకేతిక సమస్యతో తలెత్తింది. దీంతో ప్రతిరోజు ఈసీలు (ఎన్‌క్యుబరెన్స్ సర్టిఫికేట్)ల కోసం కొనుగోలుదారులు దరఖాస్తు చేసుకుంటున్నా పనులు మాత్రం కావడం లేదు. ప్రతిరోజు 30 వరకు ఈసీలు కార్యాలయానికి వస్తుంటాయి. ఏ రోజుకారోజు రిజిస్ట్రేషన్ అధికారులు దరఖాస్తులను క్లియర్ చేసేవారు. అయితే మూడు రోజులుగా ఈసీల ప్రక్రియ నిలిచిపోయింది. ఆస్తులు కొనుగోలు చేయాలన్నా, ప్లాట్లమీద రుణం తీసుకోవాలన్నా, ఇతరులకు విక్రయించాలన్నా ఈసీ తప్పనిసరి. ఈసీతో డాక్యుమెంటులో వాస్తవ పరిస్థితులు తెలుసుకోవచ్చు. అయితే ఈసీలు రాకపోవడంతో రెండు రోజులుగా వినియోగదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొంత మంది రిజిస్ట్రేషన్ కార్యాలయ ఉద్యోగులతో వాగ్వాదానికి దిగుతున్నారు. ఇక చేసేదేమిలేక 'కంప్యూటర్లు పనిచేయకపోవడం వల్ల ఈసీలు రావడం లేదు. ప్రజలు సహకరించగలరు' అని బోర్డు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా సమస్య మూడు రోజులుగా ఉన్నా సంబంధిత అధికారులు పరిష్కరించడంలో విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు.

సమస్య పరిష్కరిస్తాం

తరచూ కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. మూడు రోజులుగా కంప్యూటర్ విభాగంలో సమస్య రావడంతో ఈసీల మంజూరులో ఇబ్బందులు వచ్చాయి. ఇదే విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు విన్నవించాం. మరోసారి ఇటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం.

–నీలకంఠ, జిల్లా రిజిస్ట్రార్

సీమ ప్రాజెక్ట్‌లపై బాబుకు చిత్తశుద్ధి లేదు

- వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి


జీఎన్‌ఎస్‌ఎస్ కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాగిరెడ్డి, తదితరులు

బనగానపల్లె: సీమ ప్రాజెక్ట్‌లపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి విమర్శించారు. బనగానపల్లె సమీపంలోని జీఎన్‌ఎస్‌ఎస్ కాలువ నిర్మాణ పనులను శనివారం రైతు విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి కె. త్రినాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.భరత్‌కుమార్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం. శివరామిరెడ్డి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ షర్మిలారెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ 2009 నుంచి 2014 వరకు వైఎస్ హయాంలో రాయలసీమలోని ప్రాజెక్టుల నిర్మాణం కోసం రూ.18వేల కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తికావాలంటే రూ.8వేల కోట్ల నిధులు మంజూరు కావాల్సి ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఏటా ఆగస్టు 20 నాటికి కేసీ కెనాల్ ద్వారా నీరు విడుదలచేసే అధికారులు ఈ ఏడాది చంద్రబాబు అసమర్థత వల్లే ఇంతవరకూ విడుదల కాలేదన్నారు. మూడేళ్లుగా రాయలసీమలో కరువు తాండవిస్తున్నా ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వైఎస్సార్ జిల్లాకు చెందిన సతీష్ రెడ్డి పెంచిన గడ్డం తీయించేందుకు గత ఏడాది అతి కష్టం మీద కర్నూలు జిల్లా ఆయకట్టుకు వరప్రసాదంగా ఉన్న ఎస్సార్‌బీసీ ప్రధాన కాలువ బ్లాకులన్నింటిని మూసివేసి 4 టీఎంసీల నీటిని జమ్మలమడుగు సమీపంలోని గండికోట రిజర్వాయర్‌కు తరలించారన్నారు. నిబంధనల ప్రకారం గండికోటకు నీరు చేరాలంటే జీఎన్‌ఎస్‌ఎస్ కాలువ ద్వారా విడుదల చేయాల్సి ఉన్నా ప్రభుత్వం దొడ్డిదారిన గండికోటకు నీరు తీసుకువెళ్లిందన్నారు. పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నారని ఆయనను చూసి చంద్రబాబు బుద్ధి తెచ్చుకోవాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి నిధులు మంజూరు చేయించుకోవడంలో విఫలమయ్యారన్నారు.

ముగిసిన ఫొటో ఎగ్జిబిషన్

- తిలకించేందుకు తరలి వచ్చిన విద్యార్థులు, అధికారులు

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ ఆవరణలో జిల్లా ఫొటో జర్నలిస్ట్‌ల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ శనివారంతో ముగిసింది. చివరి రోజు కావడంతో అధికారులు, విద్యార్థులు భారీగా తరలివచ్చి ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ హరినాథరెడ్డి చక్కటి ఫొటోలు తీసిన ఫొటో జర్నలిస్ట్‌లను అభినందించారు.

–కర్నూలు(అగ్రికల్చర్)


ఫొటోలను పరిశీలిస్తున్న విద్యార్థినులు




అరె భలే బాగుందే: ఫొటోలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న విద్యార్థినులు


ఫొటోలను తిలకిస్తున్న ఫొటో గ్రాఫర్లు

పరిసరాలు శుభ్రంగా ఉంచుదాం


పరిసరాలను శుభ్రం చేస్తున్న సిబ్బంది

కర్నూలు (రాజ్‌విహార్): రైల్వే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పర్సనల్ మేనేజరు ఆదిత్య కుమార్ అన్నారు. శనివారం కర్నూలు సిటీ రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రయాణికులతో శుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రయాణికుడు స్టేషన్ పరిశుభ్రతకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజరు మక్బుల్ హుసన్, అసిస్టెంట్ మేనేజరు మోయిన్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ రహమాన్ సిద్దీఖ్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
కర్నూలు | ఆదివారం |
ఆగస్టు | 20 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Intelligence Bureau ACIO Grade-II/Executive exam success tips
→ AP Post Circle Notification 2017: 39 Multi Tasking Staff Posts
→ Download SBI: Probationary Officers Interview Call Letter

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx

Send your Feedback to..sakshieducation@gmail.com

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. ఋగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
   1) గుర్రం 2) ఆవు
   3) ఏనుగు 4) మేక
2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
   1) విప్రవినోదులు
   2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
   4) రత్నిన్‌లు
3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
   1) తాడిపత్రి (అనంతపురం)
   2) ఒంటిమిట్ట (కడప)
   3) గూడూరు (నెల్లూరు)
   4) పానగల్లు (నల్లగొండ)
4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
   1) శతపథ బ్రాహ్మణం
   2) ఐతరేయ బ్రాహ్మణం
   3) ఛాందోగ్య ఉపనిషత్తు
   4) జైమినీయ ఉపనిషత్తు
5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
   1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
   2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
   3) విరూపాక్షాలయం (హంపి)
   4) వీరభద్రాలయం (లేపాక్షి)
6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
   1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
   3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు
7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
   1) బాబర్ 2) హుమాయూన్
   3) అక్బర్ 4) జహంగీర్
8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
   1) అగ్ని 2) ఇంద్రుడు
   3) వరుణుడు 4) బ్రహ్మ
9. ఉర్దూ ఆది కవి ఎవరు?
   1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
   3) జియావుద్దీన్ బరౌనీ
   4) ఖాఫీఖాన్
10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
    1) కోకిల 2) జింక
    3) గుర్రం 4) నెమలి
11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
    1) ఆక్యుపంక్చర్
    2) అల్లోపతి 3) హోమియోపతి
    4) యునాని
12. కింది వాటిలో సరైన జత ఏది?
    1) సంగీత రత్నాకరం – శార్ఞదేవుడు
    2) మాన్‌సింగ్ – మనకుతుబల
    3) మానస కవి – రాగతరంగిణి
    4) పైవన్నీ సరైనవే
13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
    1) జహంగీర్, మెహరున్నీసా
    2) హుమాయూన్, హమీదాబేగం
    3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
    4) బాజ్ బహదూర్, రూపమతి
14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
    1) అవంతి 2) అంగ
    3) కాశీ 4) కాంభోజ
15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
    1) తుమ్రీ 2) యక్షగానం
    3) కవాలీ 4) జావళీ
16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
    1) మధుర 2) వారణాసి
    3) తిరుపతి 4) ఉజ్జయిని
17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
    1) కార్నేలియా సోరాబ్జీ
    2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
    4) సుధారఘునాథన్
18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
    1) నెల్లూరు
    2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
    4) దురాజ్‌పల్లి
19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
    1) సముద్రగుప్తుడు
    2) కౌటిల్యుడు 3) కాళిదాసు
    4) విశాఖదత్తుడు
20. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
    2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
    3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
    4) పైవన్నీ సరైనవే
21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
    1) నర్మద 2) గోమతి
    3) సరయు 4) తపతి
22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
    1) హరియాణా
    2) రాజస్థాన్ 3) బిహార్
    4) గుజరాత్
23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
    1) అలెగ్జాండర్
    2) నియార్కస్ 3) ఏరియన్
    4) సెల్యూకస్ నికేటర్
24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
    1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
    3) కాళేశ్వరం 4) ఆలేరు
25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
    1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
    3) కోతి 4) మేక
26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేసిన వారెవరు?
    1) మొదటి బుక్కరాయలు
    2) శ్రీకృష్ణ దేవరాయలు
    3) రెండో దేవరాయలు
    4) సాళువ నరసింహరాయలు
27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
    1) జైపూర్ (రాజస్థాన్)
    2) పోచంపల్లి (తెలంగాణ)
    3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
    4) హుబ్లీ (కర్ణాటక)
28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
    1) పుండరీకాక్షుడు
    2) యమునాచార్యులు
    3) రామమిత్రుడు 4) నాదముని
29. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
    2) షేక్ చినమౌలానా – నాదస్వరం
    3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
    4) పైవన్నీ సరైనవే
30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
    1) ఫ్రెంచ్ 2) రష్యన్
    3) జపనీస్ 4) జర్మన్
31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) కూర్గ్ 2) ముల్తాన్
    3) రామేశ్వరం 4) శ్రీనగర్
32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
    1) బింబిసారుడు
    2) బిందుసారుడు 3) అజాత శత్రువు
    4) ఉదయనుడు
33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
    1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
    3) రామానందుడు 4) నింబార్కుడు
34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
    1) పుష్కర్ 2) జైపూర్
    3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్
35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
    1) చామరసు
    2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
    4) కుమార వ్యాసుడు
36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
    1) ఫెరిస్టా 2) ఇబన్ బతూతా
    3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ
37. కింది వాటిలో సరైన జత ఏది?
    1) తిగావా – విష్ణు దేవాలయం
    2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
    3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
    4) పైవన్నీ సరైనవే
38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
    1) వైద్యం 2) సంగీతం
    3) సాంకేతికం 4) నృత్యం
39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
    1) సుందరంగా రాయడం
    2) శాసనాల అధ్యయనం
    3) ప్రాచీన లిపి అధ్యయనం
    4) నాణేల అధ్యయనం
40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) సూరత్ (గుజరాత్)
    2) భాగల్పూర్ (బిహార్)
    3) తంజావూరు (తమిళనాడు)
    4) భువనేశ్వర్ (ఒడిశా)
41. 'నలంద' అంటే..?
    1) అమృతాన్నిచ్చేది
    2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
    4) అజ్ఞానాన్ని అణిచివేసేది
42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
    1) బింబిసారుడు
    2) మహా పద్మనందుడు
    3) చంద్రగుప్త మౌర్యుడు
    4) పురుషోత్తముడు
43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
    1) సంతూర్
    2) వయోలిన్ 3) షెహనాయ్
    4) తబలా
44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
    1) కైకాల సత్యనారాయణ
    2) అమితాబ్ బచ్చన్
    3) రేలంగి వెంకట్రామయ్య
    4) కొంగర జగ్గయ్య
45. సరైన జత ఏది?
    1) బైశాఖీ – పంజాబ్
    2) ఓనం – కేరళ
    3) దాండియారాస్ – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
    1) శ్రీనగర్ 2) బెంగళూరు
    3) కటక్ 4) లక్నో
47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
    1) కపిలుడు 2) బాదరాయణుడు
    3) జైమిని 4) గౌతముడు
48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
    1) సత్యం, శివం, సుందరం
    2) మీ జీవితం ఆనంద భరితం
    3) మీ సౌధం, ఆకాశంలో
    4) మీరే మా ప్రపంచం
49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
    1) గులాబీ ఆకు
    2) వేప ఆకు 3) మామిడి ఆకు
    4) రావి ఆకు
50. అశ్వమేథ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
    1) గోమత్ 2) చరమ
    3) దద్రిక 4) అధివన
51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
    1) భరతనాట్యం
    2) కూచిపూడి 3) కథక్
    4) ఒడిస్సీ
52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
    1) పూష 2) ఇంద్ర
    3) వరుణ 4) సోముడు
53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
    1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
    3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్
54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
    1) ఫ్రాన్సిస్ జేవియర్
    2) సెయింట్ థామస్
    3) ఇగ్నేషియేస్ లయోలా
    4) మార్టిన్ లూథర్
55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో ..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
    1) సారానాథ్ స్తూపం
    2) దశావతార దేవాలయం
    3) పాటలీపుత్రం
    4) నలంద విశ్వవిద్యాలయం
56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
    1) వశిష్ఠుడు 2) భరద్వాజ
    3) వామదేవుడు 4) అత్రి
57. ఎన్టీఆర్ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
    1) నెమలి 2) చిలుక
    3) పావురం 4) హంస
58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
    1) వీణ 2) సరోద్
    3) నాదస్వరం 4) తబలా
59. కింది వాటిలో సరైన జత ఏది?
    1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
    2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
    3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
    4) పైవన్నీ సరైనవే
60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
    1) చిదంబర స్టేడియం
    2) చిన్నస్వామి స్టేడియం
    3) వాంఖడే స్టేడియం
    4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
   a) 7 b) 19 c) 18
   d) 9 e) 22
2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
   a) 40 b) 50 c) 25
   d) 70 e) 80
3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
   a) 15810 b) 18728
   c) 16728 d) 14728
   e) 12728
4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
   a) 8 b) 3 c) 12
   d) 16 e) None of these
5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
   a) 548 b) 505 c) 620
   d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178


6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
   a) May b) March
   c) April d) January
   e) None of these
7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
   a) A b) E c) D
   d) F e) None of these
8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
   a) January, March
   b) March, April
   c) April, May
   d) January, February
   e) None of these





9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
   a) One b) Three
   c) Two d) Four
   e) None
10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
   a) 8 % b) 10%
   c) 15% d) 18%
   e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
   a) 2005 b) 2006
   c) 2008 d) 2009
   e) 2010
12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
   a) 150% b) 250%
   c) 450% d) 350%
   e) None of these
13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
   a) 32% b) 37%
   c) 42% d) 46%
   e) 29%
14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
   a) 400 b) 1600
   c) 1800 d) 900
   e) None of these
15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
   a) 7 : 8 b) 8 : 5
   c) 5 : 8 d) 7 : 9
   e) None of these


Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.


There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
   a) 204 b) 180 c) 193
   d) 191 e) 229
17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
   a) 5 b) 8 c) 13
   d) 12 e) 18
18. What is the number of students who like exactly two drinks out of the given three options?
   a) 221 b) 223 c) 227
   d) 229 e) 231
19. What is the number of students who like at least one drink?
   a) 455 b) 465
   c) 475 d) 485
   e) 500
20. What is the number of students who like at least two drinks?
   a) 232 b) 234
   c) 236 d) 238
   e) 240
21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
   a) 8.30 a.m. b) 8.30 p.m.
   c) 10.20 a.m. d) 10.20 p.m.
   e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
   $3 + 340 = ?^3$
   $343 = ?^3$
   $? = 7$ **Ans: a**
2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
   156 + ? + 26 = 252
   ? = 70 **Ans: d**
3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
   $324 \times 6 + 1849 \times 7.5 = ?$
   $? = 15811 \cong 15810$ **Ans: a**
4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
   $\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
   $\therefore ? = 8-5 \Rightarrow 3$ **Ans: b**
5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
   8 × 86 = ? + 181
   688 = 181 + ?
   $? = 507 \cong 505$ **Ans: b**
6. In April:
   $= \frac{167}{187+146+130+326+167+180} \times 100$
   $= \frac{167}{1136} \times 100 \cong 15\%$ **Ans: c**
7. For Only 'D' continuous increment available. **Ans: c**
8. In January & February, kid's garments production is equal. **Ans: d**
9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173 = 1106
   25% ⇒ ¼ × 1106 = 277
   Only company 'D' has more than 277 **Ans: a**
10. Required $\% = \frac{180-160}{180} \times 100\%$
   = 11.11% **Ans: e**
11. In 2005,
   Difference = 250 – 200 = 50
   In 2006,
   Difference = 250 – 150 = 100
   In 2007,
   Difference = 400 – 100 = 300
   In 2008,
   Difference = 350 – 200 = 150
   In 2009,
   Difference = 400 – 300 = 100
   In 2010,
   Difference = 500 – 250 = 250 **Ans: c**
12. Req.$\% = \frac{350-100}{100} \times 100 = 250\%$ **Ans: b**
13. Req.$\% = \frac{250+300}{150+300+250+200+450+350} \times 100$
   $\cong 32\%$ **Ans: a**
14. Required average
   $= \frac{200+250+100+350+400+500}{6}$
   $= \frac{1800}{6} = 300$ **Ans: e**
15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
   7 : 8 **Ans: a**
16. Number of students who do not like any drink = 7% ⇒ 35
   Total students ⇒ 100%
   $\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



   No. of students who only like milk = 191 **Ans: d**
17. Students who only like tea and cold drink = 5 **Ans: a**
18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 **Ans: b**
19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 **Ans: b**
20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 **Ans: c**
21. 

   Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
   ∴ Remaining distance = 30 km
   time $= \frac{30}{40+50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
   = 20 min
   ∴ They meet at 10:20 a.m. **Ans: c**

దారి చూపండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి



రొయ్యలు వెనక్కి ఈదుతాయి

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది






గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి





ప్రత్యేక బలగాలు

నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపారు. శనివారం నంద్యాలకు వివిధ కంపెనీల నుంచి దాదాపు వెయ్యి మంది పారా మిలటరీ సిబ్బందిని రప్పించింది. వీరంతా పట్టణంలోని ప్రధాన రహదారులు, సమస్యాత్మక గ్రామాలను ఆధీనంలోకి తీసుకున్నారు.

– నూనెపల్లె

నల్లమలలో అగ్నిశిఖ !



అగ్నిశిఖ.. ఈ పుష్పం అందం అంతా ఇంతా కాదు. విరిసిన రోజు చూసినవాళ్లు మంత్రముగ్ధులు కావాల్సిందే. అగ్నిశిఖగా పిలవబడే ఈ చెట్టు శాస్త్రీయ నామం గ్లోరియోసా సూపర్‌బా. ఇది జింబాబ్వే జాతీయ పుష్పం. నల్లమల ఎంసీ ఫాం గ్రామ సమీప అమ్మవారి గుడి ఎదురుగా విరిసిన పుష్పాలు చూసినోళ్లకు ఆహా.. ఏమీ అందం అన్న భావన కల్గించాయి. పాముకాటుకు విరుగుడుగా, కుష్టువ్యాధి నివారణ మందుగా ఈ చెట్టు పుష్పాలు, మూలాలు బాగా పనిచేస్తాయి. 1947లో క్వీన్ ఎలిజబెత్ ఈ పుష్పం ఆకారంలో డైమండ్ చేయించుకున్నట్లు పుస్తక సమాచారం ఆధారంగా తెలుస్తోంది.

– మహానంది

ఆశలు ఆవిరి

- తుంగభద్ర డ్యామ్‌కు తగ్గిన ఇన్‌ఫ్లో
- సాగునీటి విడుదల కష్టమే
- ఆందోళన చెందుతున్న ఎల్లెల్సీ ఆయకట్టు రైతులు



చింతకుంట వద్ద ఎల్లెల్సీలో ప్రవహిస్తున్న తుంగా జలాలు

ఆదోని:

కర్ణాటకలోని తుంగభద్ర జలాశయానికి ఇన్‌ఫ్లో తగ్గిపోవడంతో దిగువ కాల్వ(ఎల్లెల్సీ) ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం నీటి చేరిక 4394 క్యూసెక్కులకు పడిపోయింది. ఈ నెల 15వ తేదీ నుంచి ఇన్‌ఫ్లో దాదాపు ఏడు వేల నుంచి 10,550 క్యూసెక్కులకు పెరిగింది. జలాశయంలో నీటి నిల్వ 52.7 టీఎంసీలకు పెరిగింది. దీంతో దిగువ కాలువ రైతుల్లో ఆశలు పెరిగాయి. కాల్వకు నీరు విడుదల చేసే అవకాశం ఉందని భావించారు. అయితే జలాశయం ఎగువ భాగంలో వర్షాలు లేకపోవంతో వరద నీటి చేరిక తగ్గింది. తుంగ, భద్ర నదులపై నిర్మించిన రెండు ప్రాజెక్టుల ప్రాజెక్టుల నుంచి ఇప్పట్లో దిగువకు నీటిని వదిలే అవకాశాలు లేకపోవడంతో ఖరీఫ్ సాగుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 23న తుంగభద్ర బోర్డు మరోసారి సమావేశం కానుంది. జలాశయంలో నీటి మట్టం ప్రస్తుతం 52.7 టీఎంసీలు ఉంది. నీటి మట్టం గత సంవత్సరంతో సమానం. జలాశయంలో నీటి మట్టం 50 టీఎంసీలు దాటితే సాగు నీటిని విడుదల చేస్తామని బోర్డు చైర్మన్ ఇర్‌కె గుప్త చేసిన ప్రకటనను రైతులు గుర్తు చేస్తున్నారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు బోర్డుపై ఒత్తిడి పెంచి నీటి విడుదలకు కృషి చేయాలని కోరుతున్నారు.

తాగునీరు విడుదల

ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు, పత్తికొండ నియోజక వర్గాలలో దిగువ కాలువ ఆధారంగా నిర్మించిన ఎస్‌ఎస్ ట్యాంకులు వెలవెలబోతున్నాయి. దీంతో వెంటనే 500 క్యూసెక్కులు తాగు నీటి కోసం విడుదల చేయాలని జిల్లా సాగు నీటి శాఖ అధికారులు బోర్డుకు ఇండెంట్ పెట్టారు. దీంతో మూడు రోజుల క్రితం బోర్డు అధికారులు కర్ణాటక ఇండెంట్‌తో కలిపి దిగువ కాల్వకు 700 క్యూసెక్కులు విడుదల చేశారు. శనివారం ఆంధ్ర సరిహద్దు బార్డర్ హాలహర్వి మండలం చింతకుంట గ్రామంసమీపంలో ఉన్న 135 కిలోమీటరు వద్దకు చేరినట్లు దిగువ కాలువ కౌతాళం డీఈఈ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. మరో నాలుగైదు రోజుల్లో కోడుమూరు వరకు నీరు చేరే అవకాశం ఉంది. కాలువకు నీటి విడుదల చేయడంతో ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపల్ అధికారులతో పాటు గ్రామీణ నీటి సరఫరా అధికారులు పంపింగ్ చేసేందుకు సిద్ధం అవుతున్నారు.

ఆంధ్రకు చేరిన తుంగా జలాలు

ఆలూరు: కర్నూలు, ఆలూరు, ఆదోని డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు తాగునీటి అవసరాల కోసం తుంగభద్ర బోర్డు అధికారుల విడుదలచేసిన తాగునీరు శనివారం ఆంధ్ర సరిహద్దు బార్డర్ హాలహర్వి మండలం చింతకుంట గ్రామ సమీపంలోని 135 కిలో మీటరు వద్దకు చేరాయి. ఆలూరు, ఆదోని నియోజక వర్గాల్లోని ఎస్‌ఎస్ ట్యాంకులను నింపుకోవాలని దిగువ కాల్వ జేఈ ఉసేన్.. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు, నీటి సంఘం నాయకులకు సూచించారు. బాపురం, చింతకుంట, విరుపాపురం, సమ్మత్‌గేరి తదితర ఎస్‌ఎస్ ట్యాంకులను పంపుసెట్ల ద్వారా నింపుకోవడానికి సంబంధిత ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నిజామోహిద్దీన్ ఆదేశించారు.

పోలీస్ పరిశీలకుడిగా డేవిడ్‌సన్

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల నియోజకవర్గానికి పోలీస్ పరిశీలకుడిగా సీనియర్ ఐపీఎస్ అధికారి డేవిడ్‌సన్ దేవాశీర్వాదంను ఎన్నికల కమిషన్ నియమించింది. ఇతను శనివారం సాయంత్రం కర్నూలుకు వచ్చి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణతో సమావేశం అయ్యారు. అనంతరం నంద్యాలకు వెళ్లారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్ నంద్యాల నియోజకవర్గానికి సాధారణ పరిశీలకుడు, వ్యయ పరిశీలకుడుతో పాటు ఆదాయపు పన్ను శాఖ అధికారిని నోడల్ అధికారిగా నియమించింది. ప్రస్తుతం పోలీస్ పరిశీలకుడిని నియమించింది. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకున్న చర్యలను ఇతను పరిశీలిస్తారు.

డబ్బు సంచులతో వచ్చిన

చంద్రబాబుకు బుద్ధి చెప్పండి

• ఎమ్మెల్యే రోజా





చాపిరేవులలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రోజా (ఇన్‌సెట్లో) రోడ్‌షోకు హాజరైన జనం

నంద్యాల రూరల్:

డబ్బు సంచులతో నంద్యాలకు వచ్చిన చంద్రబాబుకు బుద్ధిచెప్పాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా ప్రజలకు పిలుపునిచ్చారు. అన్నిరంగాల్లో విఫలమైన చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నంద్యాల ప్రజలు తీర్పునివ్వాలని, ఇక్కడి నుండే బాబు పతనం మొదలుకావాలని ఆమె అన్నారు. శనివారం నంద్యాల నియోజకవర్గంలోని గుంతనాల, మిట్నాల, పుసులూరు, చాపిరేవుల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పామోహన్‌రెడ్డిని గెలిపించాలంటూ రోజా రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలుగా నేటికీ అసెంబ్లీ రికార్డుల్లో కొనసాగుతూ.. నంద్యాలలో వైఎస్సార్‌సీపీకి వ్యతిరేకంగా మంత్రులు ఆదినారాయణరెడ్డి, అమర్‌నాథరెడ్డి, అఖిలప్రియ ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. పదవులకు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో గెలిచి, నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. డబ్బు సంచులతో వచ్చిన చంద్రబాబుకు నంద్యాల ఓటర్లు ఓటుతో బుద్ధిచెప్పాలని కోరారు. రాజన్న ఆదర్శ పాలన కోసం జగనన్నను ముఖ్యమంత్రి చేద్దామని, అందుకు నంద్యాల నుంచే నాంది పలకాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతులను, మహిళలను, నిరుద్యోగులను మోసగించిన చంద్రబాబుకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. ప్రజాక్షేత్రంలో గెలవలేక అడ్డదారుల్లో లోకేష్‌కు ఎమ్మెల్సీ కట్టబెట్టి.. మంత్రి పదవి కూడా ఇచ్చారని విమర్శించారు. బాబు మోసాలను గుర్తుంచుకొని ఆ పార్టీకి బుద్ధిచెప్పాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి శిల్పామోహన్‌రెడ్డికి అఖండ మెజార్టీ అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. రోడ్‌షోలో ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద రెడ్డి ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ నాయకురాలు డాక్టర్ శశికళారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మతిన్ ముజాదీ, గుంతనాల నాయకులు గాలి సుధీర్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, శంకర్, బాలస్వామి, మిట్నాల నాయకులు ఇప్పల చిన్నతిరుపతిరెడ్డి, కేపీ శివరామిరెడ్డి, కె.తిరుపతిరెడ్డి, సర్పంచ్ ప్రమీలమ్మ, సరస్వతి, సజ్జల రామచంద్రారెడ్డి, షేక్ హుసేన్‌బీ, రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, పుసులూరు నాయకులు న్యాయవాది ముక్కర రామకృష్ణారెడ్డి, కరుణసుధాకర్‌రెడ్డి, సురేంద్రారెడ్డి, పులయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, చాపిరేవుల నాయకులు సర్పంచ్‌జూపల్లె వాణి, ఎంపీటీసీ జయమ్మ, రామసుబ్బన్న, మల్లికార్జునరెడ్డి, గోవిందరెడ్డి, బి.బాలిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, శశిభూషణ్‌రెడ్డి, డాక్టర్ ప్రఫుల్లారెడ్డి, విజయరాజు, ప్రకాశం, చాకలి నాగరాజు తదితరులు రోడ్‌షోలో పాల్గొన్నారు.

నేడు గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సమావేశం

కర్నూలు (టౌన్): నగరంలోని స్థానిక కేసీ కెనాల్ వద్ద ఉన్న వినాయక్‌ఘాట్ మందిరంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు సమితి కార్యదర్శి కాళింగి నరసింహా వర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీ నుంచి నగరంలో ప్రారంభమవుతున్న గణేష్ ఉత్సవాల నిర్వహణపై చర్చించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి నగరంలోని గణేష్ కమిటీ నాయకులు హాజరు కావాలన్నారు.